ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -117 | పేజీలు - 8 | వెల - 03/- | శుక్రవారం 14 ఆగస్టు 2026

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం



## కర్నూలు జైలులో ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించిన జగన్

**ఇవాళ జైలులో నన్ను కూడా అవమానించారు: జగన్**

**చంద్రబాబు రెడ్ బుక్ పాలనతో ప్రతిపక్షాన్ని అణిచివేస్తున్నారని ఆరోపణ**

**బాధితులే నిందితులుగా మారుతున్నారని, విరూపాక్షి ఘటనే ఉదాహరణ అన్న జగన్**

**బీసీ, మైనారిటీ నేతలను లక్ష్యంగా చేసుకుని కేసులు పెడుతున్నారని విమర్శ**

**తాను నాటిన తప్పుడు విత్తనాలే రేపు చంద్రబాబును చుట్టుకుంటాయని హెచ్చరిక**



**కర్నూలు ఆగస్టు 13, ( రిపబ్లిక్ న్యూస్):-**
రాష్ట్రంలో అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు ఘటనే నిలువెత్తు నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ అన్నారు. కర్నూలు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్యే విరూపాక్షిని గురువారం ఆయన ములాఖత్‌లో భాగంగా కలిశారు.

మిగతా 2లో.



# చర్చలు లేకుండానే ముగిసిన పార్లమెంట్ సమావేశాలు

## చివరి రోజు సైతం విపక్షాల నిరసనలు



**మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా..**

**పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!**

**ఆరు చరణాల జాతీయ గేయం ఆలాపన**

**ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సహా సభ్యుల హాజరు**

**'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ వచ్చిన కొద్ది రోజులకే ఘటన**

**రాజ్యసభ కూడా 'వందేమాతరం'తోనే ముగింపు**

**ఢిల్లీ ఆగస్టు 13, ( రిపబ్లిక్ న్యూస్):-**
పార్లమెంట్ చరిత్రలో గురువారం అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. వర్షాకాల సమావేశాల చివరి రోజు లోక్‌సభ కార్యకలాపాలు తొలిసారి 'వందేమాతరం'తో ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా సభ్యులంతా సభలో ఉండగా ఆరు చరణాల జాతీయ గీతాన్ని ఆలపించారు. 'వందేమాతరం' ఆలాపన పూర్తయ్యాక లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. రాజ్యసభ కూడా జాతీయ గేయంతోనే సమావేశాలను ముగించింది. దీంతో పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం నమోదైంది. 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ కల్పించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా

మిగతా 2లో.

# విదేశాంగ విధానమంటే ఆలింగనాలు కాదు

**: మోదీపై రాహుల్ గాంధీ విమర్శలు**

**ప్రధాని నరేంద్ర మోదీ తీరుపై రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు**

**వేదికపైనే కాంగ్రెస్ నేతను కౌగిలించుకుని సెటైర్**

**చైనా, ఇరాన్ విషయంలో భారత వైఖరిని తప్పుపట్టిన రాహుల్**

**బీజేపీ, ఆరెస్సెస్‌ను జోకర్ల బృందంగా అభివర్ణన**



**ఢిల్లీ ఆగస్టు 13, ( రిపబ్లిక్ న్యూస్):-**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రపంచ దేశాల అధినేతలను ఆలింగనం చేసుకోవడం, వ్యక్తిగత స్నేహాలను ప్రదర్శించడం విదేశాంగ విధానం అనిపించుకోదని, దేశ ప్రయోజనాలను కాపాడటమే అసలైన దౌత్యమని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో జరిగిన 'రచనాత్మక్ కాంగ్రెస్' జాతీయ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో.

# అమరావతి నిర్మాణం భవిష్యత్‌కు ప్రతీక

**అమరావతి రైతులది త్యాగమే కాదు.. స్ఫూర్తి కూడా**

**వారే లేకుంటే అమరావతే లేదన్నది సత్యం**

**రైతులను భాగస్వాములను చేసేందుకే ల్యాండ్ పూలింగ్**

**గ్రాఫిక్స్ అన్నవారికి చెంపపెట్టులా నిర్మాణాలు**

**సైబరాబాద్ స్ఫూర్తితో అమరవాతి నిర్మాణానికి అడుగు**

**స్టీల్ బ్రిడ్జ్ ప్రారంభంలో సిఎం చంద్రబాబు**

**అమరావతి,ఆగస్టు 13, ( రిపబ్లిక్ న్యూస్):-**
అమరావతి రైతులది త్యాగమే కాదు.. స్ఫూర్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వారు ముందుకు రాకుంటే ఇవాళ రాజధాని నిర్మాణాన్ని ఊహించలేమని అన్నారు.
గత ప్రభుత్వం వారిని కేసులతో అనేక ఇబ్బందులకు

మిగతా 2లో.





# ఏనుగులు జీవవైవిధ్యానికి కాపలాదారులు..

**వాటి సంరక్షణ ప్రజా ఉద్యమంగా మారాలి: పవన్ కల్యాణ్**

**ప్రపంచ ఏనుగుల దినోత్సవంలో పాల్గొన్న పవన్ కల్యాణ్**

**దేశంలో ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కి పెరిగిందన్న డిప్యూటీ సీఎం**

**మానవ-ఏనుగుల సంఘర్షణను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నామని వెల్లడి**



**విశాఖపట్నం,ఆగస్టు 13, ( రిపబ్లిక్ న్యూస్):-**
ఏనుగులు కేవలం అడవులకే పరిమితం కాకుండా జీవవైవిధ్యానికి కాపలాదారులుగా, దేశ సంస్కృతి, వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన ప్రపంచ ఏనుగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన,

మిగతా 2లో.

# మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే

**కొందరు 4శాతం రిజర్వేషన్లపై కోర్టు మెట్లెక్కారు**

**ఇంటింటికీ వెళ్లి ఓట్ల గల్లంతును పరిశీలించండి**

**మైనార్టీల ప్రతిభా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఆగస్టు 13, ( రిపబ్లిక్ న్యూస్):-**
ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ముస్లింలకు కాంగ్రెస్ 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, వీటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారని ముఖ్యమంత్రి విమర్శించారు. అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మైనారిటీల ప్రతిభా సదస్సుకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మైనారిటీలకు

మిగతా 2లో.



# ఖర్గేకు అవమానం..

## రాష్ట్రవ్యాప్త నిరసనలకు షర్మిల పిలుపు

**ఖర్గే పర్యటించిన స్థలాన్ని శుద్ధి చేయడంపై షర్మిల తీవ్ర ఆగ్రహం**

**ఇది దళితుల వ్యక్తిత్వానికి జరిగిన అవమానమంటూ విమర్శ**

**బీజేపీ కుల వివక్షకు, విభజన రాజకీయాలకు నిదర్శనమని ఆరోపణ**

**అమరావతి,ఆగస్టు 13, ( రిపబ్లిక్ న్యూస్):-**
కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు అవమానం జరిగిందంటూ, బీజేపీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానిలో ఖర్గే పాల్గొన్న సభా ప్రాంగణాన్ని బీజేపీ,

మిగతా 2లో.

# ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తొలి అడుగు

**ఓటర్ల జాబితాల ప్రచురణకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్**

**సెప్టెంబర్ 3న పురపాలికల్లో, ఆగస్టు 17న కొన్ని పంచాయతీల్లో జాబితాల ప్రకటన**

**ఆగస్టు 31లోగా గ్రామ పంచాయతీల్లో పోలింగ్ కేంద్రాల ఖరారుకు ఆదేశాలు**

**సెప్టెంబర్, అక్టోబర్‌లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అంచనా**

**అమరావతి,ఆగస్టు 13, ( రిపబ్లిక్ న్యూస్):-**
ఏపీ లో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి కీలక ముందడుగు పడింది. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఓటర్ల జాబితాల ప్రచురణకు నోటిఫికేషన్లు జారీ చేయడంతో ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైనట్టయింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా, మున్సిపల్ కార్పొరేషన్లు,

మిగతా 2లో.



# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం





**మొదటిపేజీ తరువాయి**

అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు 'రెడ్ బుక్' రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

తాను ఇవాళ జైలుకు వస్తే తనను కూడా అవమానించే ప్రయత్నం చేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక మాజీ ముఖ్యమంత్రిగా వచ్చిన నన్ను లోపల కూర్చోబెట్టి ఫోటో తీయకుండా, గ్రిల్స్ బయట నిలబెట్టి ఫోటో తీశారు. ఇది చంద్రబాబు శాడిస్టిక్ మనస్తత్వానికి నిదర్శనం. మా హయాంలో పీపుల్ ఫ్రెండ్లీ పోలీస్ స్టేషన్లు తీసుకొస్తే, వీళ్లు అవమానించే సంస్కృతిని తెచ్చారు" అని అన్నారు.

ప్రభుత్వాలు శాశ్వతం కాదని చంద్రబాబు గుర్తుంచుకోవాలని జగన్ హెచ్చరించారు. "ఈరోజు మీరు ఏ తప్పుడు విత్తనాలు నాటుతున్నారో, అవే రేపు మహావృక్షాలై మిమ్మల్ని రెండింతలుగా చుట్టుకుంటాయి. ఈ కక్ష సాధింపు రాజకీయాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు" అని జగన్ హెచ్చరించారు. సమయం వేగంగా గడిచిపోతుందని, ఈ దుర్మార్గపు పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడతారని ఆయన వ్యాఖ్యానించారు."ఈ వెన్నుపోటు పార్టీ పాలనలో బాధితులే నిందితులుగా మారుతున్నారు. దాడికి గురైన వారిపైనే కేసులు పెడుతున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నారు. దీనికి విరూపాక్షి ఉదంతమే ప్రబల ఉదాహరణ" అని జగన్ పేర్కొన్నారు. ఆగస్టు 1న చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో తమ పార్టీ కార్యకర్త గిరి తనపై దాడి జరుగుతోందని, రక్షించమని రాత్రి 7:45 గంటలకు ఎమ్మెల్యే విరూపాక్షికి ఫోన్ చేసి, వీడియోలు పంపాడని జగన్ ఆధారాలను చూపుతూ వివరించారు. వెంటనే ఎమ్మెల్యే స్థానిక ఎస్సైకి 7:47 గంటలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినా పోలీసులు స్పందించలేదన్నారు. పైగా, కార్యకర్తను కాపాడటానికి వెళ్లిన ఎమ్మెల్యేపై దాడి చేశారని, ఆయన తమ్ముడి చేయి విరగ్గొట్టారని ఆరోపించారు. దాడికి గురైన విరూపాక్షి ఫిర్యాదును పోలీసులు తీసుకోకపోగా, అర్ధరాత్రి 2:45 గంటలకు వందల మంది పోలీసులు దొంగల్లా ఆయన ఇంటిపై పడి, తలుపులు, సీసీ కెమెరాలు ధ్వంసం చేసి, ఒక ఉగ్రవాదిని పట్టుకున్నట్లు అరెస్టు చేశారని జగన్ మండిపడ్డారు. గంటల వ్యవధిలోనే ఎమ్మెల్యేపై, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు కలిపి మొత్తం 38 మందిపై మూడు వేర్వేరు అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారని తెలిపారు. ఒకే వ్యక్తి పేరును ఎఫ్ఐఆర్‌లో రెండుసార్లు చేర్చడం చూస్తే, కేసు ఎంత కట్టుకథో అర్థమవుతోందన్నారు. ఈ ప్రభుత్వం బీసీ, మైనారిటీ వర్గాల నాయకత్వాన్ని అణిచివేసేందుకు కుట్ర చేస్తోందని జగన్ ఆరోపించారు. మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడి బైక్ యాక్సిడెంట్‌ను హత్యాయత్నంగా చిత్రీకరించడం, మాజీ ఎమ్మెల్యే ముస్తఫాపై కిడ్నాప్ కేసు పెట్టడం, కారుమూరు సునీల్‌పై అక్రమ కేసులు బనాయించడం వంటివి ఇందులో భాగమేనని విమర్శించారు.

# అమరావతి నిర్మాణం భవిష్యత్‌కు ప్రతీక

**మొదటిపేజీ తరువాయి**

గురిచేసినా, రాజధాని కోసం త్యాగాలకు వెరవలేదని అన్నారు. రాజధాని అమరావతిని కలిపే ప్రధాన రహదారి సీడ్ యాక్సెస్ రోడ్డు ఈ-3ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. సీడ్ యాక్సెస్ రోడ్డును అనుసంధానించే స్టీల్ బ్రిడ్జిల ప్రారంభానికి సూచికగా ఉండవల్లి వద్ద శిలాఫలకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం కాలినడకన వెళ్లి స్టీల్ బ్రిడ్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు హాజరైన రైతులు, స్థానికులను ఉద్దేశించి సీఎం మాట్లాడారు.

రాష్ట్ర విభజన తర్వాత ఏమవుతుందో తెలియని స్థితిలో అందరం ఉన్నామని, రాజధాని ఎక్కడ నిర్మించాలో అర్థం కాని పరిస్థితి అన్నారు. శివరామకృష్ణ ఆధ్వర్యంలో కమిటీ వేశారు. మెజారిటీ ప్రజలు అమరావతినే సూచించారు. రాజధాని లేకపోతే మనం ఏమీ చేయలేమని గ్రహించి నిర్మాణానికి సంకల్పించా.. కేవలం ఓ 50 ఎకరాల్లో భవనాలు నిర్మించవచ్చని, అయితే భవిష్యత్ ఏం కావాలన్న ప్రశ్న ఉదయించడంతో అమరావతి నిర్మాణానికి పూనుకున్నామని అన్నారు. అయితే ఇందుకోసం భూములు కావాలి కదా? మహానగరంగా ఎలా చేయాలని ఆలోచిస్తే.. ల్యాండ్‌పూలింగ్ కాన్సెప్ట్ వచ్చింది. రాజధాని నిర్మాణంలో రైతులను భాగస్వాములను చేస్తే బాగుంటుందని ఆలోచించా. ఒక్కమాట చెప్పగానే.. నన్ను నమ్మి భూములిచ్చేందుకు అన్నదాతలు ముందుకొచ్చారు. నోటిఫికేషన్ ఇచ్చిన 58 రోజుల్లోనే రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది. 33వేల ఎకరాలు ఇచ్చేందుకు.. 29వేల మంది రైతులు ముందుకొచ్చారు. అమరావతి రైతాంగానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని నాటి సంగతులను సీఎం చంద్రబాబు వివరించారు.సింగపూర్ మోడల్‌తో అమరావతిని నిర్మిస్తున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తనపై ఉన్న నమ్మకంతో ఆ ప్రభుత్వం ఉచితంగా ప్లాన్ ఇచ్చారని అన్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డుతో అమరావతికి కనెక్టివిటీ పెరగనుందని పేర్కొన్నారు. రాజధాని లేకపోతే మనం ఏమీ చేయలేమని గ్రహించా నని తెలిపారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన అమరావతి రైతులకు పాదాభివందనం చేస్తున్నానని అన్నారు. రైతులు లేకపోతే రాజధాని లేదని చెప్పుకొచ్చారు. ఆనాడు అమెరికాలో పర్యటించి.. సైబరాబాద్ రూపకల్పన చేశామని ప్రస్తావించారు. రూపాయి తీసుకోకుండా అమరావతి కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్ రూపొందించిందని సీఎం చంద్రబాబు కొనియాడారు. ఏపీకి గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. అమరావతి రైతుల త్యాగమే కాదని.. స్ఫూర్తి కూడా చాలా గొప్పదని ప్రశంసించారు. నాడు రాజధాని ఎక్కడ కట్టాలనే సందిగ్ధత ఉండేదని తెలిపారు. శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఇందుకోసం ఓ కమిటీ వేశారని ప్రస్తావించారు. రాజధానిగా అమరావతినే మెజార్టీ ప్రజలు కోరుకున్నారని ప్రస్తావించారు. ప్రజల నిర్ణయం మేరకే రాజధాని అమరావతి నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. ఆనాడు సైబరాబాద్‌ను నిర్మించామని చెప్పారు.

హైదరాబాద్ ఆదాయం పెరగడానికి తాను చేసిన అభివృద్ధే కారణమని పేర్కొన్నారు. ప్రజల నిర్ణయం మేరకే రాజధాని అమరావతిని ఎంపిక చేశామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఆనాడు హైటెక్‌సిటీ నిర్మిస్తే కొంతమంది ఎగతాళి చేశారని అన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని వెల్లడించారు. హైటెక్‌సిటీ నిర్మాణం దశలోనూ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నామని చెప్పారు. విమర్శలు పట్టించుకోకుండా సైబరాబాద్ నిర్మాణంపై దృష్టి పెట్టామని తెలిపారు. ఇప్పుడు హైదరాబాద్ ఎదుగుదల చూసి గర్వపడుతున్నామని అన్నారు. రాజధాని లేకపోతే మనం ఏమీ చేయలేమని గ్రహించానని చెప్పారు. హైదరాబాద్‌ను మించిన మహానగరాన్ని నిర్మించాలని తాము సంకల్పించామని అన్నారు. సింగపూర్ మోస్ట్‌లివబుల్ కంట్రీ.. అందుకే ఆ మోడల్ తీసుకున్నామని వెల్లడించారు. గ్రాఫిక్స్ అంటూ అమరావతిని వైసీపీ నేతలు ఎగతాళి చేశారని ధ్వజమెత్తారు. ఇప్పుడొచ్చి చూడండి.. అమరావతి ఎలా ఉందో అని ప్రశ్నించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా ఆనాడు అమరావతిని రాజధానిగా అంగీకరించారని ప్రస్తావించారు. 5,10 కాదు.. 40వేల ఎకరాలు కావాలని జగన్ చెప్పారన్నారు. ఆ తర్వాత రాజధాని పేరుతో జగన్ మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. జగన్ హయాంలో రాజధాని రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేది.. అమరావతి ఉద్యమమని తెలిపారు. అమరావతి చరిత్రలో రైతులకు ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. దేవతల రాజధాని అమరావతి.. ఇక్కడ ఇబ్బందులు ఉండవని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సీడ్ యాక్సెస్ రహదారి ద్వారా రాజధానికి రాజమార్గం ఏర్పాటు చేసుకున్నాం. అమరావతిని ఆపడం ఇక ఎవరితరం కాదు. నీటి సమస్యలేని ఏకైక రాజధాని అమరావతి. విద్యుత్ స్తంభాలు, వైర్లు కనిపించని ఆధునిక నగరమిది. గ్యాస్‌తో సహా అన్నీ భూగర్భం నుంచే వెళ్లే రాజధాని మన అమరావతి. ఇవాళ ప్రారంభించిన రోడ్డు చిన్న ట్రైలర్ మాత్రమే. రాష్ట్రాభివృద్ధి విజన్‌కు అమరావతి నగర నిర్మాణం మొట్ట మొదటి సక్సెస్. రాష్ట్రాభివృద్ధిలో మొదటి మెట్టు ఎక్కాం. రాజధానితో పాటు రాష్ట్రం అంతటా అభివృద్ధి కావాలన్నదే నా ఆకాంక్ష. హెల్తీ వెల్తీ హ్యాపీ కావాలన్నదే అందరి సంకల్పం కావాలి. అమరావతి నిర్మాణం చేసి చరిత్ర సృష్టిస్తున్నందుకు గర్వంగా ఉందని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులుఉ పి.నారాయణ, నాదెండ్ల మనోహర్, తాడికొండ శాసనసభ్యుడు తెనాలి శ్రావణ్ కుమార్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, ఎంపీ భాష్యం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే

**మొదటిపేజీ తరువాయి**

అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మైనారిటీ రిజర్వేషన్లకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యతిరేకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ నేతృత్వంలోనే మైనారిటీలకు సంక్షేమం అందుతోందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ అని, హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలను నిర్వహించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ను టీజీపీఎస్సీ సభ్యుడిగా నియమించారని సీఎం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోందని చెప్పారు. నగరంలోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చింది. వాటిని రద్దు చేయాలని కొందరు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరాం. లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుంది. బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం, రూ.3కోట్ల ప్రోత్సాహకం ఇచ్చాం. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల




ఊసే లేదు. ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు అమ్మారు. మా ప్రభుత్వం వచ్చాక టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. అందులో విద్యావంతులను నియమించాం. టీజీపీఎస్సీ ద్వారా గ్రూప్-1 పోస్టులు భర్తీ చేశాం. గ్రూప్-1 రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. అక్కడ మంచి న్యాయవాదిని పెట్టి వాదనలు వినిపించాం. తద్వారా నియామకాలు పూర్తిచేశాం. గ్రూప్ 2, 3, 4 పోస్టుల విషయంలోనూ కోర్టుల్లో పోరాడి ఉద్యోగాలు భర్తీ చేశాం'అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని బలోపేతం చేశామని ధీమా వ్యక్తం చేశారు. రిటైర్డ్ డీజీపీని టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించామని చెప్పుకొచ్చారు. ఎంతో పారదర్శకంగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నిఖత్ జరీన్ కోసం నిబంధనలు పక్కనపెట్టి మరీ గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామని, అలాగే క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని సీఎం రేవంత్ గుర్తు చేశారు. మైనారిటీ యువత చదువుతో పాటు నైపుణ్యం సంపాదించాలని కోరారు. జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు స్కిల్స్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు.

## విదేశాంగ విధానమంటే ఆలింగనాలు కాదు

**మొదటిపేజీ తరువాయి**

విదేశాంగ విధానమంటే విదేశీ నేతలను కౌగిలించుకోవడమన్న ఆలోచన మోదీకి ఎక్కడి నుంచి వచ్చిందో అర్థం కావడం లేదని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా తన వాదనను వివరించేందుకు వేదికపై ఉన్న రచనాత్మక్ కాంగ్రెస్ చీఫ్ సందీప్ దీక్షిత్‌ను ఆయన ఆలింగనం చేసుకున్నారు. తన నాయనమ్మ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీతో కలిసి బాల్యంలో అమెరికా వెళ్లిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ, దేశాధినేతల అధికారిక పర్యటనలు వ్యక్తిగత పర్యటనలు వంటివి కావని ఆయన పేర్కొన్నారు.ఇరాన్, అమెరికా, రష్యాలతో భారత్‌కు సుహృద్భావ సంబంధాలు ఉన్నప్పటికీ, ఇరాన్ వివాదంలో మధ్యవర్తిత్వం వహించే అరుదైన అవకాశాన్ని భారత్ కోల్పోయిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని సరిహద్దు ప్రాంతాల్లో భారత సైన్యం పెట్రోలింగ్‌ను చైనా అడ్డుకుంటోందని, గల్వాన్ ఘర్షణల విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి దేశాన్ని బలహీనపరిచిందని ఆయన విమర్శించారు.బీజేపీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్)లను ఒక 'జోకర్ల బృందం'గా అభివర్ణించిన రాహుల్ గాంధీ, ఆ సంస్థలు దేశంపై ఏకపక్ష రాజకీయ వ్యవస్థను రుద్దేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఇదే కార్యక్రమంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, పార్లమెంటులో ప్రతిపక్షాల గొంతును ప్రభుత్వం విస్మరిస్తోందని మండిపడ్డారు

## ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తొలి అడుగు

**మొదటిపేజీ తరువాయి**

మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో సెప్టెంబర్ 3న ఫొటో ఎలక్టోరల్ రోల్స్‌ను ప్రచురించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, గతంలో జాబితాలు ప్రచురించని 20 గ్రామ పంచాయతీల్లో ఆగస్టు 17న ఓటర్ల జాబితాలను ప్రకటించాలని స్పష్టం చేశారు.

ఈ మేరకు ఎన్నికల నిర్వహణకు యంత్రాంగాన్ని సిద్ధం చేసే పనులను ఎస్ఈసీ వేగవంతం చేసింది. ఇటీవల మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల కార్యదర్శులతో కమిషనర్ పునేతా సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. ఎన్నికల నిర్వహణలో మొదటి దశ అయిన ఓటర్ల జాబితాల ప్రకటనతో ఈ కసరత్తు మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా 123 కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లోని 4,033 డివిజన్లు, వార్డులకు ఓటర్ల జాబితాలను ప్రచురించనున్నారు. వీటిలో 17 కార్పొరేషన్లు, 88 మున్సిపాలిటీలు, 18 నగర పంచాయతీలు ఉన్నాయి. 2021లో కొన్ని చోట్ల న్యాయస్థానాల్లో కేసుల కారణంగా ఎన్నికలు నిలిచిపోగా, ఈసారి అన్నిచోట్లా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.మరోవైపు, గ్రామ పంచాయతీల్లో కూడా ఎన్నికల ప్రక్రియ ఊపందుకుంది. ఈ నెల 21 నుంచి 31వ తేదీలోగా రాష్ట్రంలోని 13 వేలకు పైగా గ్రామ పంచాయతీల్లో పోలింగ్ కేంద్రాల జాబితాలను ప్రచురించాలని, వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ఖరారు చేయాలని ఆదేశించారు. 2026 జనవరి 1వ తేదీని అర్హతగా తీసుకుని తుది ఓటర్ల జాబితాలను సిద్ధం చేయనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో మేయర్లు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్ పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేసే అవకాశం ఉంది. ఈ పరిణామాలతో అంతా ప్రణాళిక ప్రకారం జరిగితే సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలల్లో స్థానిక ఎన్నికలు జరగవచ్చని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## ఖర్గేకు అవమానం..

**మొదటిపేజీ తరువాయి**

హిందుత్వ సంస్థలు గంగాజలంతో శుద్ధి చేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది బీజేపీ కుల దురహంకారానికి, దళిత వ్యతిరేక విధానాలకు నిదర్శనమని ఆరోపిస్తూ రేపు (ఆగస్టు 14) రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చారు.

ఈ ఘటనపై షర్మిల తీవ్రంగా స్పందించారు. "బీజేపీ చేసిన హవనం.. దళితుల వ్యక్తిత్వానికి జరిగిన హననం" అని ఆమె అభివర్ణించారు. దళితుల పట్ల వివక్ష చూపడమే బీజేపీ సిద్ధాంతమని, కులమతాల మధ్య విభేదాలు సృష్టించడం ఆ పార్టీ మనస్తత్వమని విమర్శించారు. రామ్ లీలా మైదానంలో ఖర్గే అడుగుపెట్టిన స్థలాన్ని శుద్ధి చేయడం బీజేపీ పాటిస్తున్న అంటరానితనానికి, అసమానతలకు అద్దం పడుతుందని ఆమె మండిపడ్డారు. ఇది సభ్యసమాజం సిగ్గుతో తలవంచుకోవాల్సిన చర్య అని, రాజ్యాంగ విలువలను తునాతునకలు చేసే ఈ రాక్షస చర్యను యావత్ దేశం ఖండిస్తోందని తెలిపారు.

ఈ సిగ్గుమాలిన చర్యను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఉద్యమిస్తోందని, అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోనూ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు షర్మిల ప్రకటించారు. ఆగస్టు 14వ తేదీ సాయంత్రం ప్రతి జిల్లా కేంద్రంలో డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఆధ్వర్యంలో భారీ మార్చ్, సత్యాగ్రహం నిర్వహించాలని ఆమె పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ మార్చ్‌ను స్థానిక అంబేద్కర్ లేదా గాంధీ విగ్రహాల వద్ద ముగించి, ఖర్గేకు సంఘీభావంగా సత్యాగ్రహం చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమాల్లో డీసీసీ, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలు, పార్టీ అనుబంధ విభాగాలు, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని షర్మిల కోరారు. ఇటువంటి వివక్ష, విభజన కుట్రలను దేశ ప్రజలు సహించబోరని బీజేపీకి శక్తివంతమైన సందేశం పంపాలని ఆమె పిలుపునిచ్చారు.

## ఏనుగులు జీవవైవిధ్యానికి కాపలాదారులు..

**మొదటిపేజీ తరువాయి**



వన్యప్రాణుల సంరక్షణ, మానవ-ఏనుగుల సంఘర్షణ నివారణపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం వల్ల, 2014 నుంచి ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కు పెరిగిందని, అలాగే 150 ఏనుగుల కారిడార్లను గుర్తించి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 132 నుంచి 142 వరకు అడవి ఏనుగులు ఉన్నాయని వెల్లడించారు. పలమనేరు, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ప్రధాన సమస్యగా మారిన మానవ-ఏనుగుల సంఘర్షణను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులను తీసుకువచ్చి ముసలివాగు వద్ద ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, వీటి సహాయంతో 50కి పైగా ఆపరేషన్లు నిర్వహించి మానవ మరణాలను 70 శాతం వరకు తగ్గించగలిగామని స్పష్టం చేశారు.

అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'హనుమాన్' కార్యక్రమంలో భాగంగా ర్యాపిడ్ రెస్పాన్స్ వాహనాలతో పాటు ఏడు ప్రత్యేక వన్యప్రాణుల అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. వీటి ద్వారా ఇప్పటివరకు 200కు పైగా వన్యప్రాణులను రక్షించడంతో పాటు 30కి పైగా ప్రత్యేక ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఏనుగుల సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతో ఒక ప్రజా ఉద్యమంగా మారాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## చర్చలు లేకుండానే ముగిసిన పార్లమెంట్ సమావేశాలు

**మొదటిపేజీ తరువాయి**

అడ్డుకోవడం, పాడకుండా నిరోధించడం నేరంగా పరిగణించేలా కొత్త చట్టం తీసుకొచ్చారు.కేంద్ర హోంశాఖ జనవరి 28న 'వందేమాతరం' ఆలాపనపై మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాక ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లో ఆరు చరణాలు ఆలపించాలని అందులో సూచించింది.అయితే వర్షాకాల సమావేశాలు మాత్రం తీవ్ర రాజకీయ వేడితో సాగాయి. జులై 20న సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పలు అంశాలపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగాయి. సభా కార్యక్రమాలు పలుసార్లు స్తంభించాయి.చివరి రోజు కూడా విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం వద్ద బీజేపీ, విపక్షాలు వేర్వేరుగా నిరసనలు చేపట్టాయి. ఈ గందరగోళం మధ్యే 'వందేమాతరం'తో సభ ప్రారంభం కావడం ఈ సమావేశాల చివరి రోజుకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.నీట్‌పేపర్ లీక్ వ్యవహారంపై సమగ్ర చర్చకు సిద్ధమని బుధవారం అమిత్‌షా పార్లమెంటులో మీడియాతో పేర్కొన్నారు. ఈ అంశంపై చర్చకు సమయాన్ని పెంచేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. అయితే నిరసనకారులపై కాల్పులు, పోలీసుల దాడికి ఎవరు ఆదేశాలిచ్చారనే దానిపై యువతకు సమాధానం కావాలని, అమిత్‌షా ఇచ్చే ప్రసంగం కాదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చర్చ ప్రతిపాదనను తిరస్కరించారు.'గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ చట్టం'కు సవరణలు చేసే బిల్లును లోక్‌సభ బుధవారం ఎటువంటి చర్చా లేకుండానే ఆమోదించింది. రాజ్యసభ మరో రెండు బిల్లులను 'జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (సవరణ) బిల్లు, 2026' 'కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026'ను ఆమోదించింది.

ప్రజా రిపబ్లిక్

శుక్రవారం 14 ఆగస్టు 2026

# క్రీడాభివృద్ధికి ఆర్డీటీ అండ

## స్పోర్ట్స్, ఎడ్యుకేషన్ సెంటర్ ప్రారంభం

## ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు







**మడకశిర స్పోర్ట్స్, ఆగస్టు 13,(రిపబ్లిక్ న్యూస్):** గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి సరైన శిక్షణ, అవకాశాలు కల్పించే దిశగా కీలక ముందడుగు పడింది. ఈ సందర్భంగాశ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో విన్సెంట్ ఫెర్రర్ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ), బార్సిలోనా ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్డీటీ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఐపీఎస్, జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, ఐఏఎస్, ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్, గుండుమల తిప్పేస్వామి తదితరులు హాజరయ్యారు.

**ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ కేంద్రం కీలక వేదిక**

విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో క్రీడా శిక్షణతో పాటు డిజిటల్ ఎడ్యుకేషన్, లైబ్రరీ, జీవన నైపుణ్యాల అభివృద్ధికి అవసరమైన వసతులు అందుబాటులోకి రానున్నాయి. చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా చిన్ననాటి నుంచే ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ఈ కేంద్రం కీలక వేదికగా నిలవనుంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక విద్యా వనరులు, డిజిటల్ పరిజ్ఞానం అందించడంతో పాటు ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ వంటి జీవన నైపుణ్యాలను పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కేంద్ర ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన ఇంటర్, స్కూల్ టోర్నమెంట్ ఫైనల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. మడకశిర ప్రాంతం నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను తీర్చిదిద్దడంతో పాటు విద్యా రంగంలోనూ విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ఈ కేంద్రం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆర్డీటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్టాన్‌ఫోర్డ్ అద్భుతం..

## సీమలోనూ అలాంటి విద్యాసంస్థలు రావాలి

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



**అమెరికా /అనంతపురం, ఆగస్టు 13,(రిపబ్లిక్ న్యూస్ ):** ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ అద్భుతమని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమెరికా పర్యటనలో ఉన్న పరిటాల సునీత బుధవారం యూనివర్సిటీని సందర్శించారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఇక్కడ ఎంబీఏ చదివిన నేపథ్యంలో యూనివర్సిటీ విశేషాలను ఆయనతో పంచుకున్నారు. ప్రపంచస్థాయి మేనేజ్‌మెంట్ విద్యలో స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ ప్రోగ్రామ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడ ప్రవేశం పొందడం అత్యంత కష్టసాధ్యమని తెలిపారు. ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థలో మంత్రి నారా లోకేశ్ విద్యనభ్యసించడం గర్వకారణమన్నారు.

**పలువురు ప్రముఖులు నోబెల్ బహుమతి గ్రహీతలు**

ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతున్న అనేక దిగ్గజ సంస్థల వ్యవస్థాపకులు, ప్రముఖులు ఈ విశ్వవిద్యాలయంతో అనుబంధం కలిగి ఉన్నారని, పలువురు నోబెల్ బహుమతి గ్రహీతలు ఇక్కడ చదివిన వారిలో ఉన్నారని తెలిపారు. స్టాన్‌ఫోర్డ్‌లో పొందిన విజ్ఞానం, అనుభవంతోనే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడంతోపాటు విద్యారంగంలో వినూత్న సంస్కరణలకు లోకేశ్ శ్రీకారం చుడుతున్నారని సునీత అభిప్రాయపడ్డారు. రాష్ట్ర మంత్రిగా నారా లోకేశ్ అత్యుత్తమ సేవలు అందిస్తుండటం పట్ల గర్వంగా ఉందన్నారు. అదే సమయంలో రాయలసీమ ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ అనంతపురం వంటి ఉన్నత విద్యాసంస్థలు ఉన్నప్పటికీ ప్రపంచస్థాయి ప్రమాణాలతో మరిన్ని విశ్వవిద్యాలయాల అవసరం ఉందని పేర్కొన్నారు. స్టాన్‌ఫోర్డ్ తరహా ప్రమాణాలతో రాయలసీమలోనూ అత్యుత్తమ విద్యాసంస్థలను ఏర్పాటు చేసే దిశగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రి నారా లోకేశ్‌ను ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు.

# సజావుగా అంగన్వాడీ ఆయాల ఇంటర్వ్యూలు



**శ్రీ సత్యసాయి/ధర్మవరం, ఆగస్టు 13,(రిపబ్లిక్ న్యూస్):** అంగన్వాడీ ఆయాల ఎంపికకు సంబంధించి ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగాయి. ఆర్డీఓ రాంభూపాల్‌రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా ఐసీడీఎస్ పీడీ కటారి ప్రమీల ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. ధర్మవరం సీడీపీఓ శైలజ, చెన్నేకొత్తపల్లి సీడీపీఓ కవిత, బత్తలపల్లి సీడీపీఓ సరస్వతి సమక్షంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేపట్టినట్లు పీడీ ప్రమీల తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆమోదం కోసం పంపనున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ ఆమోదం అనంతరం అర్హులైన అభ్యర్థులకు త్వరలో నియామక పత్రాలు అందజేస్తామని ఆర్డీఓ రాంభూపాల్‌రెడ్డి, పీడీ ప్రమీల తెలిపారు. ఆయా ప్రాజెక్టుల పరిధిలోని సూపర్‌వైజర్లు ఇంటర్వ్యూ ప్రక్రియలో పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు



**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 13,(రిపబ్లిక్ న్యూస్):** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు సూచించారు. స్థానిక వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో పనిచేస్తున్న 75 మంది ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని సూచించారు. జాతీయ నాణ్యత హామీ ధ్రువీకరణ (ఎన్‌క్యూఏఎస్)లో 95 శాతానికి పైగా మార్కులు సాధించేలా ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేయాలని కోరారు. ప్రజలు మెచ్చే విధంగా వైద్య సేవలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, రోగుల పట్ల సిబ్బంది వ్యవహరించే తీరులో నాణ్యతను పెంచాలని పేర్కొన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలను అమలు చేసేలా సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం అధికారులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కిషోర్, జాతీయ నాణ్యత ప్రమాణాల సంస్థ జిల్లా మేనేజర్లు స్టీఫెన్ పాల్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పర్యటనపై కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలీసుల పర్యవేక్షణ

## ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు.. శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 13)**మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలోని సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యటన మార్గం, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో భద్రతా పరిస్థితులను పర్యవేక్షించారు.జాతీయ రహదారిపై ప్రజలు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత సీఐలు, ఎస్సైలకు అధికారులు దిశానిర్దేశం చేశారు. పర్యటన ప్రశాంతంగా జరిగేలా పోలీసు అధికారులు, సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతలను పర్యవేక్షించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేసి, పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు చేపట్టారు.

# సమరయోధుల ఆశయాల బాటలో నడుద్దాం

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు -దేశభక్తి నినాదాలతో తిరంగా సైకిల్ ర్యాలీ








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 13)** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు కలలుగన్న దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు సాగాలని ఆయన అన్నారు.80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కర్నూలులోని చారిత్రాత్మక కొండారెడ్డి బురుజు నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం వరకు త్రివర్ణ పతాకాలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో సాగిన ఈ ర్యాలీలో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, ఐక్యతతో కూడిన భారతదేశ నిర్మాణానికి ప్రతి పౌరుడు తన వంతు కృషి చేయాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు.దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంతో పాటు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమరయోధుల ఆశయాల బాటలో నడుస్తూ దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, కార్యదర్శి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ పవన్ కుమార్ రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరా మరింత మెరుగుపరచాలి

## నీటి శుద్ధి కేంద్రంలోని యంత్రాల మరమ్మతులు వెంటనే చేపట్టాలి -నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 13)** నగరంలో తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరచడంతో పాటు విస్తరిత కాలనీల్లో నీటి సరఫరాపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు.అశోక్‌నగర్‌లోని నీటి శుద్ధి కేంద్రం (పంప్‌హౌస్)ను ఆయన పరిశీలించారు. రా వాటర్ పంప్స్, హై లిఫ్ట్ పంప్స్, కెమికల్ డోసింగ్ పంప్స్, ఫ్లాష్ మిక్సర్, ఫ్లాక్యులేటర్, క్లారిఫయర్, ఫిల్టర్ పంప్స్, క్లోరినేషన్ సిస్టమ్, వాటర్ క్వాలిటీ సెన్సర్స్ పనితీరును పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన తాగునీటిని అందించేందుకు నీటి శుద్ధి కేంద్రంలోని అన్ని యంత్రాలు పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరమ్మతులు అవసరమైన యంత్రాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్న పరికరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.నీటి శుద్ధి ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. నీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు పంపింగ్, శుద్ధి, సరఫరా వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విస్తరిత కాలనీల్లో నీటి సరఫరాకు సంబంధించి ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో నీటి సరఫరా సమయాలను సమీక్షించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, డీఈఈ నరేష్, ఏఈలు జనార్దన్, ప్రవీణ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నగరడోన రిజర్వాయర్ ను పూర్తి చేయండి

## ఏపి రైతు సంఘం నాయకులు డిమాండ్






**చిప్పగిరి, ఆగస్టు, 13,( రిపబ్లిక్ న్యూస్)** పెండింగ్ లో ఉన్న నగరడోన రిజర్వాయర్ కు నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ప్రభాకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు.గురువారం నగరడోన గ్రామం లో రైతుల సమస్యలను అడిగి తెలుసుకొని రిజర్వాయర్ శంకుస్థాపన బోర్డు నందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2008లో అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 11కోట్లతో నిదులు మంజూరు చేసి శంకుస్థాపన చేసి 600 ఎకరాలు రైతుల నుండి భూములు కొనుగోలు చేయడం జరిగింది.అప్పటి నుండి మొదలు పెట్టకపోవడంతో గత ప్రభుత్వంలో 53 కోట్లతో వైఎస్ జగన్ హయాంలో మంత్రి జయరాం మరోసారి శంకుస్థాపన చేసి పనులు మొదలు పెట్టిన మధ్యలో ఆగిపోయిందన్నారు, నిధులు మంజూరు చేయకుండా పెండింగ్ ఉంచి కాలయాపన చేయడం జరిగిందన్నారు.టిడిపి ప్రభుత్వం వచ్చి రెండేళ్ళైనా నిధులు కేటాయించకుండా మభ్యపెట్టి రైతులను మోసం చేస్తుందన్నారు.ఇప్పటికైనా నిధులు కేటాయించి పనులు చేపట్టకపోతే ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో 7గ్రామాల రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమం లో రైతు సంఘం నాయకులుపి.హనుమంతు, సిద్దయ్యగౌడ్, ఈరన్న,షాకీర్,అంజి,గోవర్ధన్, ఉప్పరి గోపాల్, కుమార్ రెడ్డి, కోట్ల గోవిందు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గోవర్ధన్ నగర్‌లో నూతన రైతు బజార్ ప్రారంభం

**రైతులకు తొలి ప్రాధాన్యతతో రైతు బజార్ల నిర్వహణ -జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**దళారుల ప్రమేయాన్ని అరికట్టి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 13)**
రైతులు తమ పంట ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించుకునేలా రైతు బజార్లను అందుబాటులోకి తీసుకువస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.
పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం గోవర్ధన్ నగర్‌లో రూ.54.52 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు బజార్‌ను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే ఐదు రైతు బజార్లు పనిచేస్తున్నాయని, మరో నాలుగు రైతు బజార్ల ఏర్పాటుకు అవసరమైన భూమిని కేటాయించామని తెలిపారు. త్వరలోనే ఆయా ప్రాంతాల్లో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. రైతు బజార్లలో ప్రభుత్వం నిర్దేశించిన ధరలను బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించి, అదే ధరలకు కూరగాయలు విక్రయించేలా చర్యలు తీసుకుంటామన్నారు.
రైతు బజార్లలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, మరుగుదొడ్లు, ఆర్ఓ ప్లాంట్లు, స్టాళ్ల మరమ్మతులు తదితర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గోవర్ధన్ నగర్ పరిసర ప్రాంతాల రైతులు గతంలో సి-క్యాంప్ తదితర ప్రాంతాల్లోని రైతు బజార్లకు వెళ్లాల్సి వచ్చేదని, స్థానికంగానే రైతు బజార్ ఏర్పాటు చేయడంతో వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.
గోవర్ధన్ నగర్ రైతు బజార్‌లో 34 స్టాళ్లను ఏర్పాటు చేశామని, స్టాళ్ల కేటాయింపులో రైతులకు తొలి ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ రంగంలో ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవకాశం కల్పిస్తామన్నారు. రైతులు,



వినియోగదారుల మధ్య దళారీ వ్యవస్థను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

**దళారుల ప్రమేయాన్ని అరికట్టి రైతులకు మేలు చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ 201419 ప్రభుత్వ హయాంలోనే గోవర్ధన్ నగర్‌లోని ఈ స్థలాన్ని పరిరక్షించామని తెలిపారు. స్థానిక రైతుల కోరిక మేరకు ఇక్కడ రైతు బజార్ ఏర్పాటు చేయాలనే ప్రయత్నాలు అప్పట్లో ప్రారంభమయ్యాయని, అప్పటి ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి సహకారంతో ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.
గోవర్ధన్ నగర్‌లో రైతు బజార్ ఏర్పాటు చేయడంతో ముజఫర్ నగర్, గోవర్ధన్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు కూరగాయల కొనుగోలు కోసం సి-క్యాంప్ రైతు బజార్‌కు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. రైతులు పండించిన కూరగాయలను దళారులకు తక్కువ ధరకు విక్రయించకుండా నేరుగా రైతు బజార్‌లో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.
చుట్టుపక్కల గ్రామాలతో పాటు చిన్నటేకూరు తదితర ప్రాంతాల నుంచి కూడా రైతులు ఇక్కడికి వచ్చి పంటలను విక్రయించుకునే అవకాశం ఉందన్నారు. పాణ్యం నియోజకవర్గంలో మరో రైతు బజార్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సి-క్యాంప్ రైతు బజార్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.6 కోట్ల నిధులు మంజూరు చేశారని, పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

**రైతులు నేరుగా పంటలను విక్రయించుకునేలా రైతు బజార్: జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ రైతులు మూడు, నాలుగు నెలలు కష్టపడి పండించిన కూరగాయలను మధ్యవర్తులకు తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితి లేకుండా రైతు బజార్ ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులు తమ పొలాల్లో పండించిన కూరగాయలను నేరుగా రైతు బజార్‌కు తీసుకువచ్చి విక్రయించుకోవచ్చన్నారు.
రైతుల పేరుతో దళారులు, హోల్‌సేల్ వ్యాపారులు రైతు బజార్‌లో కూరగాయలు విక్రయించే విధానాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులు, వినియోగదారుల సంఖ్య పెరగడానికి ప్రారంభంలో కొంత సమయం పట్టే అవకాశం ఉందని, స్థానిక ప్రజలు రైతు బజార్‌ను నిరంతరం వినియోగించుకోవాలని కోరారు.
ఈ ప్రాంత రైతులకు అవగాహన కల్పించి వారు తమ పంటలను నేరుగా రైతు బజార్‌కు తీసుకువచ్చేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. రైతులు నేరుగా విక్రయిస్తే వారికి మెరుగైన ధర లభించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.
కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఏడి ఏ. నారాయణమూర్తి, మార్కెట్ యార్డ్ అధికారి రఘురాం రెడ్డి, సెక్రటరీ ఆర్. జయలక్ష్మి, నంద్యాల ఏడి రెహమాన్, పాణ్యం సెక్రటరీ రెహమాన్, తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

**హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో తహసీల్దార్లు రవికుమార్, రమేష్‌బాబు ఆధ్వర్యంలో జెండా ర్యాలీ**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 13)**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కర్నూలు పట్టణంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రమేష్‌బాబు తమ సిబ్బందితో కలిసి జాతీయ జెండాలను చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్లు మాట్లాడుతూ జాతీయ జెండా దేశ గౌరవానికి ప్రతీక అని అన్నారు. జాతీయ జెండాను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేసి, స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని చాటాలని వారు కోరారు.



# పింఛన్ల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలి

**డీఆర్‌డీఏ పీడీ శైలజ**





**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 13,(రిపబ్లిక్ న్యూస్):**జిల్లాలో పింఛన్ల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగానిర్వహించాలని డీఆర్‌డీఏ పీడీ శైలజ పేర్కొన్నారు. గురువారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీపై ఐవీఆర్ఎస్ ద్వారా సేకరిస్తున్న లబ్ధిదారుల ఫీడ్‌బ్యాక్‌పై సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో జరిగిన సమావేశంలో క్షేత్రస్థాయిలో పింఛన్ల పంపిణీ జరుగుతున్న తీరు, లబ్ధిదారుల నుంచి వస్తున్న స్పందన, ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ వివరాలను పరిశీలించారు. డీఆర్‌డీఏ పీడీ శైలజ, సెర్ప్ రాష్ట్ర కార్యాలయ పెన్షన్స్ అదనపు డైరెక్టర్ హనుమ నాయక్, జీఎస్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారి నాసరరెడ్డి సమావేశానికి హాజరయ్యారు. ఐవీఆర్ఎస్ ద్వారా సేకరించిన ఫీడ్‌బ్యాక్‌ను విశ్లేషించి, లోపాలను గుర్తించి పనితీరును మరింత మెరుగుపర్చాలని అధికారులు సూచించారు. పింఛన్ల పంపిణీలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో పింఛన్ల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో పెన్షన్స్ హెచ్‌డీ డీపీఎం ఎన్.రవీంద్రబాబు, పెన్షన్స్ ఏపీవో అజంతుల్లా, డిప్యూటీ ఎంపీడీవోలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, పింఛన్ల పంపిణీ అధికారులు, డీఆర్‌డీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య విగ్రహ ఏర్పాటుకు రూ.10 వేల విరాళం

**విరాళం అందజేసిన శివ కుమార్ నాయక్ (జీవీఎస్ఎస్)**



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 13,(రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న గిరిజనుల ఆరాధ్య దైవం ఏకలవ్య విగ్రహానికి గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం (జీవీఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ నాయక్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఏకలవ్య విగ్రహ కమిటీ సభ్యుడు పామిడి సాకే గోవింద్‌కు ఆయన ఈ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా శివకుమార్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జాతి అభివృద్ధి, సంక్షేమం కోసం తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడూ ముందుంటా నన్నారు. గతంలోనూ అనేక మంది అవసరాలకు తనవంతు సహాయం అందించినట్లు తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవం ఏకలవ్య విగ్రహ ఏర్పాటు కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గర్మా మల్లికార్జున నాయక్, ఆల్ ఇండియా ఏరుకుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాకే చిరంజీవి, ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పామిడి సాకే గోవిందు, రాజు నాయక్, సంఘం నాయకులు బాబు నాయక్, ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో అధికారుల పరిశీలన

**మౌలిక వసతులపై ఆరా.. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చర్యలు**



**గుత్తి, ఆగస్టు 13: (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి మండలం బేతపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను గురువారం అధికారులు పరిశీలించారు. ఏపిడీవో ప్రభాకర్ నాయక్, ఏపిడీవో-టు నరసింహులురెడ్డి పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు కేంద్రాల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, ఓటర్లకు కల్పించాల్సిన సౌకర్యాలపై ఆరా తీశారు.
ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, వెలుతురు, గాలి ప్రసరణ, మరుగుదొడ్లు, ర్యాంపులు తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఏవైనా లోపాలు లేదా అదనపు సౌకర్యాలు అవసరమైతే వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని సూచించారు. పోలింగ్ నిర్వహణలో అధికారుల సమన్వయం కీలకమని, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారులు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సమయంలో స్థానిక సిబ్బంది వారికి వివరాలు అందించారు.

# డిమాండ్ల సాధనకు .. ఎలాంటి పోరాటానికైనా సిద్ధం

**ఏపీజీటి సిఎన్ఏ హెచ్చరిక**

**నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

**జిల్లా అధ్యక్షురాలుగా శ్రీదేవి,**

**ప్రధాన కార్యదర్శిగా శాంతకుమారి**

**వారం రోజుల్లో కార్యాచరణను ప్రకటిస్తాం**

**నూతన కమిటీ సభ్యులు**



**అనంతపురం వైద్యం, ఆగస్టు 13,(రిపబ్లిక్ న్యూస్):**
గత 16 ఏళ్లుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటాలు చేస్తున్నామని, అయితే కూటమి ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ నర్సెస్ అసోసియేషన్ నూతన కమిటీ హెచ్చరించింది. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ధన్వంతరి హాల్లో గురువారం కాంట్రాక్ట్ నర్సులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్.పి. పద్మావతి, ఉపాధ్యక్షురాలు భానులత, గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్ లలిత ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
అందులో భాగంగా జిల్లా అధ్యక్షురాలిగా శ్రీదేవి, ప్రధాన కార్యదర్శిగా శాంతకుమారి, కోశాధికారిగా అరుణజ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రశాంతి ని ఎన్నుకున్నారు.

**కాంట్రాక్ట్ లకు ఉద్యోగ భద్రత లేకపోవడం బాధాకరం**

ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు శ్రీదేవి, ఇతర కమిటీ సభ్యులు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో వివిధ కేటగిరీల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గత 16 ఏళ్లుగా సేవలందిస్తున్నామని తెలిపారు. 2018లో కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలు అందించినప్పటికీ, ఉద్యోగ భద్రత లేకపోవడం బాధాకరమన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం గత జూన్ 17న విజయవాడ ధర్నాచౌక్‌లో వేలాది మంది కాంట్రాక్ట్ ఉద్యోగులతో మహాధర్నా నిర్వహించినట్లు గుర్తు చేశారు. అనంతరం జూలై 6న ప్రభుత్వానికి 45 రోజుల గడువు ఇచ్చినా ఇప్పటివరకు సానుకూల స్పందన రాలేదని, చర్చలకు కూడా ఆహ్వానం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వారం రోజుల్లో ప్రభుత్వం స్పందించకపోతే కార్యాచరణ ప్రకటించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**మృతి చెందిన కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా**

కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని, రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు 100 శాతం గ్రాస్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మృతి చెందిన కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించడంతోపాటు కుటుంబంలో ఒకరికి కాంట్రాక్ట్ ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈపీఎఫ్ పరస్పర బదిలీల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం రానున్న రోజుల్లో ఐక్య పోరాటాలు చేస్తామన్నారు.

**నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యుల వివరాలు ..**

ఉపాధ్యక్షులుగా సుజాత, ఎర్రిస్వామి, జోష్ణ; సంయుక్త కార్యదర్శులుగా శోభ, హేమలత, మేరీ మార్గరెట్; సబ్ ట్రెజరర్‌గా శ్యామల; ఆర్గనైజింగ్ సెక్రటరీగా నారాయణమ్మ; ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా రాజేశ్వరి, పద్మావతి, సాధిక్, సుజాత, లీలావతి, దివ్యభారతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**బెంగళూరు /రాప్తాడు, ఆగస్టు 13,(రిపబ్లిక్ న్యూస్):**
ఆపదలో ఉన్న బాధితులకు అండగా ఉంటామని, వైద్య చికిత్స విషయంలో అవసరమైన సహకారం అందిస్తామని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బెంగళూరులోని మహావీర్ జైన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాప్తాడు మండలం గాండ్లపర్తి గ్రామానికి చెందిన గవ్వల నరేష్‌ను ఆయన పరామర్శించారు. పాము కాటుకు గురైన నరేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ప్రకాష్‌రెడ్డి బెంగళూరుకు వెళ్లి నేరుగా ఆసుపత్రిలో అతడిని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.
నరేష్‌కు అందుతున్న వైద్య చికిత్స, ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి తదితర అంశాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వైద్య సేవలను ఎప్పటికప్పుడు అందించాలని వైద్యులను కోరారు. నరేష్ కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆయన అధైర్యపడవద్దని, మెరుగైన వైద్యం అందుతున్నందున త్వరలోనే కోలుకుంటారని భరోసా కల్పించారు. అనంతరం అదే ఆసుపత్రిలో అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్న అనంతపురం రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామానికి చెందిన నర్ర వెంకటరామిరెడ్డిని కూడా మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. వెంకటరామిరెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు ఆయనకు అందుతున్న వైద్య సేవలపై వైద్యులతో చర్చించారు.
చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకుని, ఆరోగ్యం మెరుగుపడేందుకు అవసరమైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇరువురు బాధితుల కుటుంబ సభ్యులతో ప్రకాష్‌రెడ్డి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు మానసిక ధైర్యం ఎంతో అవసరమని, వైద్య చికిత్సతో పాటు కుటుంబ సభ్యులకు భరోసా కల్పించడం కూడా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఇరువురికీ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆకాంక్షించారు.

# కూటమి ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యం: పాణ్యం ఎమ్మెల్యే





## ఇంటింటి ప్రచార కార్యక్రమం

**కల్లూరు ప్రతినిధి, ఆగస్టు 13(రిపబ్లిక్ న్యూస్)**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "2 ఏళ్ల నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి ఇంటింటి ప్రచారం" కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలం నేర్వాడ మరియు సల్కాపురం గ్రామాలలో పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి నియోజకవర్గంలో చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు సమగ్రంగా వివరించారు. అనంతరం ఇప్పటివరకు గ్రామాల చేసిన పనులు మరియు రాబోయే రోజుల్లో చేయబోయే వివిధ అభివృద్ధి పనుల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏపీ కార్పొరేషన్ డైరెక్టర్, కల్లూరు మండలం అధ్యక్షుడు రామాంజనేయులు, ఏపీ ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ రామ గిడ్డయ్య, నెర్వాడ గ్రామ నాయకులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాంత మోహన్ రెడ్డి, జాఫర్, సల్కాపురం గ్రామ నాయకులు దేవేందర్ రెడ్డి, బతుకన్న, శేఖర్, మౌలాలి, క్లస్టర్ ఇంచార్జి మహానంది, మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ లో మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డికి
# ఘన స్వాగతం పలికిన వైసీపీ నాయకులు

**కర్నూలు జిల్లా సబ్ జైలులోఉన్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి కి మాజీ సీఎంవైయస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శ**











**ఓర్వకల్ ప్రతినిధి, ఆగస్టు 13 (రిపబ్లిక్ న్యూస్)**
వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌లో వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి , వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ కాటసాని శివ నరసింహారెడ్డి ఘన స్వాగతం పలికారు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రాకతో ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్ పరిసరాలు జై జగన్ నినాదాలతో మార్మోగాయి. వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు,
అక్రమ కేసులతో కర్నూలు జిల్లా సబ్‌జైలులో ఉన్న ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి కి జగనన్న పరామర్శ. కర్నూలు హైదరాబాద్ హైవేలోని పంచలింగాల వద్ద ఉన్న సబ్‌జైలుకు మధ్యాహ్నం 3:50 గంటలకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కాన్వాయ్ చేరుకుంది. జగనన్నను చూసేందుకు భారీగా జనం తరలిరావడంతో కేవలం 38 కి.మీ ప్రయాణానికి దాదాపు 4 గంటల 30 నిమిషాల సమయం పట్టింది. సబ్‌జైలులో ఉన్న ఆలూరు ఎమ్మెల్యే శ్రీ విరూపాక్షి ని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ములాఖత్‌లో పరామర్శించారు, జగన్ తో పాటు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కూడా ములాఖత్‌లో పాల్గొన్నారు.
సుమారు 25 నిమిషాల పాటు విరూపాక్షి గారితో మాట్లాడి, ఆయన ఆరోగ్యం, కేసు వివరాలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అనంతరం జైలు వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, కాటసాని రామభూపాల్ రెడ్డి , కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి శిల్ప చక్రపాణి రెడ్డి రవి రెడ్డి పత్తికొండ శ్రీదేవి , ఎస్వీ విజయ మనోహరి, బుట్టా రేణుక, గంగుల నాని , ఎమ్మెల్సీ ఇషాక్ బాషా ,కాటసాని రామిరెడ్డి, నందికొట్కూరు ఇంచార్జ్ దారా సుధీర్, ఆదోని సాయి ప్రసాద్ రెడ్డి , మంత్రాలయం బాల నాగి రెడ్డి ,యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి , రాజీవ్ రెడ్డి , విరూపాక్షి భార్య, కుమారుడితో కలిసి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడారు, కూటమి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ బీసీలు, మైనార్టీలపై పగ తీర్చుకుంటోందని జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిపై అన్యాయంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు బనాయించారని ఆరోపించారు. విరూపాక్షి తమ్ముడి చేయి విరగ్గొట్టిన వారిపై మాత్రం ఎలాంటి పోలీసు చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ పక్షపాత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ ప్రభుత్వ కక్షపూరిత, పక్షపాత వైఖరికి విరూపాక్షి అరెస్టే నిదర్శనమని అన్నారు. ర్యాలీలు, రోడ్‌షోలు, బహిరంగ సభలకు అనుమతులు లేవంటూ పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించినప్పటికీ, వాటిని లెక్కచేయకుండా జగనన్నకు అండగా నిలిచేందుకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత కల్పించడంలో పోలీసులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్రంగా ఆరోపించారు..
అక్రమ కేసులకు భయపడేది లేదు.. ప్రజల కోసం పోరాటం ఆగదు.. వైఎస్సార్‌సీపీ శ్రేణులకు జగనన్న ఎప్పుడూ అండగా ఉంటారు అని తెలిపారు. పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కాటసాని, నరసింహారెడ్డికార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్క వైఎస్సార్‌సీపీ నాయకుడికి, కార్యకర్తకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలిపారు.

# తెర్నేకల్‌లో పేదల కళ్లలో వెలుగులు
## - 50 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

**ఆరోగ్యశ్రీ ద్వారా ఇప్పటివరకు 1079 కంటి ఆపరేషన్లు - ఆర్కే కంటి ఆసుపత్రి సేవలు అభినందనీయం**







**దేవనకొండ , ఆగస్టు 13( ప్రజా రిపబ్లిక్ న్యూస్): -**
పేద, నిరుపేదలకు ఉచిత కంటి వైద్య సేవలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఎమ్మిగనూరులోని ఆర్కే కంటి వైద్యశాల సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. తెర్నేకల్ గ్రామంలో గత నెల జూలై 26న నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 200 మంది ఓపీకి హాజరుకాగా, 70 మందిని ఆరోగ్యశ్రీ పథకం కింద కంటి ఆపరేషన్లకు సిఫార్సు చేశారు. వారిలో 50 మంది ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆగస్టు 13న ఆర్కే కంటి ఆసుపత్రిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ఆసుపత్రిలో ఇప్పటివరకు 1079 కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు వెల్లడించారు. తెర్నేకల్ శిబిరంలో ఆపరేషన్లు చేయించుకున్న 50 మందికి కంటి అద్దాలు, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. పేదల కోసం ఉచితంగా కంటి వైద్య సేవలు అందిస్తున్న డా. హేమంత్ కుమార్ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఎమ్మిగనూరు పేదల డాక్టర్ మాలకొండయ్య, తెర్నేకల్ సర్పంచ్ మొగతల్ అరుణ్ కుమార్లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, "పేదల కళ్లలో వెలుగు నింపే వైద్య సేవే నిజమైన మానవ సేవ. ఇలాంటి మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి పేదల కళ్లలో ఆనందాన్ని చూడాలి" అని అన్నారు. పేద, నిరుపేదలకు అందుబాటులో ఉచిత వైద్య సేవలు అందిస్తున్న ఆర్కే కంటి వైద్యశాల యాజమాన్యాన్ని గ్రామస్థులు అభినందించారు.

# వివాహ ఆహ్వాన పత్రికలు అందజేత



**గుత్తి, ఆగస్టు 13: (రిపబ్లిక్ న్యూస్)**గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుటుంబంలో జరగనున్న వివాహ వేడుకకు గుత్తి పట్టణ, మండలానికి చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, కూటమి నాయకులు హాజరుకావాలని గుత్తి, పామిడి నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్ కోరారు. ఈ మేరకు గురువారం గుత్తి పట్టణ టీడీపీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులు, కూటమి నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికలను అందజేశారు.
ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు, యువనేత గుమ్మనూరు ఈశ్వర్, ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు తనయుడు యువనేత గుమ్మనూరు మహి కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ నెల 30న జరగనున్న తమ సోదరి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని వారు మీడియా ప్రతినిధులను కోరారు.
అనంతరం గుత్తి పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలను కలిసి వివాహ ఆహ్వాన పత్రికలను అందించారు. వివాహ వేడుకకు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుమ్మనూరు ఈశ్వర్ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీనివాసులు, రమేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చౌడేపల్లిలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ





**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 13 రిపబ్లిక్ న్యూస్**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చౌడేపల్లి మండల కేంద్రంలో 'హర్ ఘర్ తిరంగా' యాత్రలో భాగంగా భారీ ర్యాలీని అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు.
పంచాయతీ కార్యదర్శి జ్ఞాన ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన, ఎంపీడీవో లీలా మాధవి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉత్సాహంగా సాగిన ప్రదర్శన చౌడేపల్లి జెడ్పీహెచ్ఎస్ ప్లస్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అంగన్‌వాడీ సిబ్బంది కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ప్రదర్శన చేపట్టారు. గ్రామంలోని బజార్ వీధి, పోస్టాఫీస్ వీధి తదితర ప్రాంతాల గుండా ర్యాలీ సాగింది.
విద్యార్థులు జాతీయ జెండాలు చేతబూని, దేశభక్తిని పెంపొందించే నినాదాలు చేస్తూ ర్యాలీలోపాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ లోకేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాశంకర్ తో పాటు ఉపాధ్యాయులు అరుంధతి, అక్బర్ బాషా, మునిరాజు, ఆనంద్, శ్రీనివాసులు, జయరాం, మధుసూదన్, జ్ఞానశేఖర్ రెడ్డి, లావణ్య, కవిత, సుమిత్ర, భారతి, కళ్యాణి భారతి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ఉమా మహేశ్వర్ రెడ్డి పుట్టినరోజు
# ఘనంగా రక్తదాన అన్నదాన కార్యక్రమం.







**రైల్వే కోడూరు ఆగస్టు 13 రిపబ్లిక్ న్యూస్.**
మండల కేంద్రం చిట్వేలి మాజీ సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చిట్వేలి లో
రక్తదాన, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినదిఆడంబరాలు, ఆర్భాటాలకు స్వస్తి పలికి, సామాజిక శ్రేయస్సే పరమావధిగా చిట్వేలి మాజీ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించారు, చిట్వేల్ మండల నాయకులు సరికొత్త ఆదర్శాన్ని చాటాయి. చిట్వేల్ ఉపసర్పంచ్ సిగమాల ఉమామహేశ్వర్ రెడ్డి యాభై ఆరో ఏట అడుగుపెడుతున్న శుభ సమయాన్ని పురస్కరించుకుని అభిమానులు, ప్రజాప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేపట్టిన సేవా కార్యక్రమాలు మిన్నంటాయి. ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడటమే నిజమైన జన్మదిన సందేశమని చాటుతూ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి న భూతో న భవిష్యత్ అన్నట్లుగా స్పందన లభించింది. యువత, కార్యకర్తలు ఉత్సాహంగా క్యూ కట్టి దాదాపు 102 మంది రక్తదానం చేసి తమ నాయకుడిపై ఉన్న అపరిమితమైన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ రక్త దాన శిబిరం లో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ తరఫున డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో జరగగా విజయ శ్రీ బ్లడ్ బ్యాంక్ తరఫున హరికృష్ణ ఇన్చార్జిగా వ్యవహరించారు



# రిజర్వ్ ఫారెస్ట్‌లో... అక్రమ వన్యప్రాణుల వేట

**నిఘా సమాచారంతో ఏడుగురు అరెస్టు**
**నాటు తుపాకీ, బుల్లెట్లు, గన్‌పౌడర్,**
**ద్విచక్ర వాహనం స్వాధీనం**
**వివరాలు వెల్లడించిన అటవీశాఖ అధికారులు**






**శ్రీ సత్యసాయి క్రైమ్, ఆగస్టు 13, (రిపబ్లిక్ న్యూస్):**
వన్యప్రాణుల వేట కు పాల్పడుతున్న ముఠాను అటవీ శాఖ అధికారులు ఏడుగురును అరెస్టు చేశారు. అనంతరం వారి వద్ద నుంచి నాటు తుపాకీ, బుల్లెట్లు, గన్‌పౌడర్, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బ మండలం దొరగల్లు ఈస్ట్ బీట్ పరిధిలోని దొరగల్లు రిజర్వ్ ఫారెస్ట్‌లో పాశంబావి ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని సాగుతున్న అక్రమ వేట కార్యకలాపాలను అటవీ శాఖ అధికారులు నిఘా పెట్టి ఛేదించారు. విశ్వసనీయ సమాచారం మేరకు పకడ్బందీగా దాడులు నిర్వహించి ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

**అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా**
అటవీ ప్రాంతంలో వన్యప్రాణులు ఎక్కువగా ఉండే ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని కొంతకాలంగా అక్రమ వేటకు పాల్పడుతున్నారన్న సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. పాశంబావి ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పక్కా సమాచారం మేరకు అధికారులు దాడులు నిర్వహించి వన్యప్రాణుల వేటకు ఉపయోగించే తదితర సామగ్రితో ఉన్న ఏడుగురిని పట్టుకున్నారు. అరెస్టయిన వారిలో నార్పల మండలం రంగాపురం గ్రామానికి చెందిన రామాంజనేయులు, రాజేంద్రబాబు, కుళ్లాయప్ప, ఉమామహేష్, గంగన్న యాదవ్‌తో పాటు బత్తలపల్లి ప్రాంతానికి చెందిన ముత్యాలయ్య, ఆంజనేయులు ఉన్నారు. వీరి వద్ద నుంచి నాటి తుపాకీ (మజిల్‌లోడర్), బుల్లెట్లు, గన్‌పౌడర్, గుడ్లగూబ, ఒక స్కూటర్‌ను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆయుధ సామగ్రి, ఇతర వస్తువులను కేసు దర్యాప్తులో భాగంగా అధికారులు పరిశీలించారు.

**అక్రమ వేటగాళ్లపై నిరంతరం నిఘా కొనసాగిస్తాం**
రిజర్వ్ ఫారెస్ట్‌లో వన్యప్రాణుల వేటకు ఉపయోగిస్తున్న ఆయుధాలు, మందుగుండు సామగ్రి లభించడం తీవ్ర ఆందోళనను కలిగిస్తుందని అధికారులు పేర్కొన్నారు. అడవుల్లో వన్యప్రాణుల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అక్రమ వేటగాళ్లపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారు. అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులతో వన్యప్రాణులకు హాని కలిగించే వారిపై అటవీ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. అరెస్టు చేసిన ఏడుగురు నిందితులపై కేసులు నమోదు చేసి, అధికారులు వారిని న్యాయస్థానంలో హాజరుపరిచారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. కేసుకు సంబంధించి మరింత సమాచారం సేకరించేందుకు అటవీ శాఖ అధికారులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు.



**వన్నె ప్రాణులకు హాని కలిగించడం చట్టరీత్యా నేరం**
వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా రిజర్వ్ ఫారెస్ట్‌లపై అటవీ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో అక్రమంగా ప్రవేశించి వన్యప్రాణులను వేటాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. అడవుల్లో వేటకు పాల్పడటం, వన్యప్రాణులను పట్టుకోవడం, వాటికి హాని కలిగించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణకు ప్రజలు కూడా సహకరించాలని, అడవుల్లో అనుమానాస్పద కదలికలు కనిపించినా, అక్రమ వేటకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. దొరగల్లు రిజర్వ్ ఫారెస్ట్‌లో చేపట్టిన ఈ దాడులతో అక్రమ వేటగాళ్లలో కలకలం రేగింది. అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల రక్షణకు నిఘాను మరింత ముమ్మరం చేస్తామని, వన్యప్రాణులను వేటాడటం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. వన్యప్రాణుల నేరాలపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, నేరాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు

# ప్రఖ్యాత ‘న్యూయార్క్ టైమ్స్‘లో అమరావతిపై స్పెషల్ స్టోరీ..

## షేర్ చేసిన చంద్రబాబు



**అమరావతి,ఆగస్టు 13, ( రిపబ్లిక్ న్యూస్):-**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి దేశానికే ఒక ఆదర్శంగా నిలవాలని, జీవన ప్రమాణాల్లో కొత్త బెంచ్‌మార్క్‌ను సృష్టించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. అమరావతిపై తమ ప్రభుత్వ విజన్‌కు అంతర్జాతీయ పత్రిక ‘ది న్యూయార్క్ టైమ్స్’లో చోటు దక్కడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. “కేవలం ఒక గొప్ప రాజధానిని నిర్మించడమే మా లక్ష్యం కాదు. భారతదేశంలో జీవన ప్రమాణాలకు సరికొత్త కొలమానాన్ని నిర్దేశించడమే మా ఆశయం“ అని చంద్రబాబు పేర్కొన్నారు. హరిత నగరం, సమర్థవంతమైన, అందరినీ కలుపుకొనిపోయే నగరంగా, నాణ్యమైన జీవనశైలితో అమరావతిని తీర్చిదిద్దాలన్నదే తమ ధ్యేయమని వివరించారు.
ప్రపంచస్థాయి పట్టణ జీవనం అనేది ఒక సుదూర ఆదర్శం కాదని, భారత్ కూడా అలాంటి నగరాలను నిర్మించగలదని అమరావతి నిరూపిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. “మా లక్ష్యం ఆశయపూరితమైనదే, కానీ అది సాధించగలిగేదే. అమరావతి దేశానికి ఒక ఉదాహరణగా నిలవాలి“ అని చంద్రబాబు తన పోస్టులో స్పష్టం చేశారు. ఈ పోస్టుతో పాటు న్యూయార్క్ టైమ్స్‌లో అమరావతిపై వచ్చిన కథనం లింకును కూడా ఆయన పంచుకున్నారు.

**అమరావతిపై ‘న్యూయార్క్ టైమ్స్‘ ప్రత్యేక కథనం ఇదే.. ఒక వ్యక్తి సంకల్పంతో రూపుదిద్దుకుంటున్న నగరం!**
ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి నిర్మాణం ఇప్పుడు అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుపై అమెరికాకు చెందిన ప్రఖ్యాత పత్రిక ‘ది న్యూయార్క్ టైమ్స్‘ (టీ) ఆగస్టు 13న “ఒక వ్యక్తి సంకల్పంతో భారత్‌లో అత్యంత నివాసయోగ్య నగరాన్ని నిర్మించే యత్నం“ (One Manμs Quest to Build Indiaμs Most Livable City) అనే శీర్షికతో ఒక సమగ్ర కథనాన్ని ప్రచురించింది. కృష్ణా నది ఒడ్డున ఒకప్పుడు అరటి తోటలు, కూరగాయల పొలాలతో ఉన్న ప్రాంతంలో, ఇప్పుడు స్వతంత్ర భారతదేశంలోనే అతిపెద్ద పట్టణ ప్రణాళిక రూపుదిద్దుకుంటున్న తీరును ఈ కథనం కళ్లకు కట్టింది.

**‘ది న్యూయార్క్ టైమ్స్‘ కథనం ప్రకారం...**
సుమారు 5 కోట్ల జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా, ప్రపంచంలోనే అత్యంత నివాసయోగ్య నగరంగా అమరావతిని తీర్చిదిద్దాలన్నది చంద్రబాబు లక్ష్యం. ఇందుకోసం సుమారు 30,000 మంది రైతుల నుంచి 35,000 ఎకరాల భూమిని సమీకరించారు.
ప్రస్తుతం ప్రతిరోజూ 25,000 మందికి పైగా కార్మికులు నిర్మాణ పనుల్లో పాలుపంచుకుంటూ ఈ మహాయజ్ఞాన్ని ముందుకు నడిపిస్తున్నారు. ప్రఖ్యాత బ్రిటిష్ ఆర్కిటెక్ట్ నార్మన్ ఫోస్టర్ దీనికి అద్భుతమైన డిజైన్ అందించారు. నగరం మధ్యలో ఎత్తైన గోపురంతో శాసనసభ భవనం, దాని చుట్టూ మంచినీటి సరస్సు, ఐదు మైళ్ల పొడవునా ప్రభుత్వ భవనాలతో కూడిన గ్రిడ్ లేఅవుట్‌తో నగరాన్ని నిర్మిస్తున్నారు. అమరావతి కేవలం కాంక్రీట్ జంగిల్ కాదని, పర్యావరణ హితమైన జీవనశైలికి పెద్దపీట వేస్తున్నారని టీ తన కథనంలో పేర్కొంది. నగరంలో దాదాపు 60 శాతం ప్రాంతం పచ్చదనం లేదా నీటి వనరులతో నిండి ఉండేలా ప్రణాళికలు రూపొందించారు. సైక్లింగ్ కోసం సుమారు 2,000 మైళ్ల ప్రత్యేక లేన్లు, నగరమంతా విస్తరించిన కాలువలు, జలమార్గాలు దీని ప్రత్యేకత.
వికేంద్రీకరణ ఉత్తమమని కొందరు నిపుణులు సూచించినప్పటికీ, ఒకే కేంద్రీకృత రాజధాని ద్వారా ఆధునిక, సమర్థవంతమైన పాలన అందించాలన్న బలమైన సంకల్పంతో చంద్రబాబు ఈ ప్రాజెక్టును ముందుకు నడిపిస్తున్నారని ఈ కథనం విశ్లేషించింది. ఆయన నాయకత్వంలో రాజకీయ మార్పుల అనంతరం నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ నగరం కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, అత్యాధునిక టెక్నాలజీకి కేంద్రంగా మారనుంది. ఇందులో భాగంగా 50 ఎకరాల విస్తీర్ణంలో ‘క్వాంటం వ్యాలీ‘ పేరుతో ఒక టెక్ హబ్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే వందల మిలియన్ల డాలర్ల పెట్టుబడులు దీనికి ఖరారయ్యాయి. ఇక్కడ భూకంపాలను తట్టుకునేలా నిర్మించిన భవనంలో వచ్చే ఏడాది జనవరి నుంచి 156-క్యూబిట్ సామర్థ్యమున్న ఐబీఎం క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ప్రపంచ బ్యాంకు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థలు తొలి దశ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. పోల్స్ లేని నగరం, గ్రీన్ ఎనర్జీ, డీప్-టెక్నాలజీతో 2028 నాటికి పూర్తిస్థాయిలో నగరాన్ని ఆవిష్కరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం మీద, చంద్రబాబు వ్యక్తిగత పర్యవేక్షణలో అమరావతి నిర్మాణం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తోందని ‘న్యూయార్క్ టైమ్స్‘ అభివర్ణించింది.

# ఢిల్లీ పేలుళ్ల వెనుక అల్‌ఖైదా అనుబంధ సంస్థ

**ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడి**

**న్యూఢిల్లీ,ఆగస్టు 13, ( రిపబ్లిక్ న్యూస్):-**




ఢిల్లీ పేలుళ్ల వెనుక అల్‌ఖైదా అనుబంధ ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా ఇన్ ఇండియన్ సబ్‌కాంటినెంట్ కుట్ర ఉందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించినట్లు సమాచారం. 2025 నవంబర్‌లో ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటనపై దర్యాప్తు నేపథ్యంలో ఈ అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆల్‌ఖైదా ప్రాంతీయ కార్యకలాపాలను విస్తరిస్తున్న ఉగ్రవాద సంస్థగా నివేదిక పేర్కొన్నట్లు తెలుస్తోంది. తాలిబన్ల నుంచి మద్దతు, ఆశ్రయం లభిస్తున్నట్లు ఐక్యరాజ్య సమితి నివేదికలో ప్రస్తావించినట్లు సమాచారం. దీంతో పలు ప్రాంతాల్లో అల్‌ఖైదా నెట్‌వర్క్ మరోసారి బలపడుతున్నదనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా భారత్ సహా ఆయా దేశాల్లో ఉగ్రవాద కార్యకలాపాలకు అల్‌ఖైదా ముప్పుగా మారే అవకాశం ఉందని భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. 2025 నవంబర్‌లో ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన కుట్ర, ఉగ్రవాద నెట్‌వర్క్‌పై దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి నివేదికలోని అంశాలు కీలకంగా మారాయి. అల్‌ఖైదా తన కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రాంతీయ నెట్‌వర్క్‌లను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోందని నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. తాలిబన్ల మద్దతుతో పలు ప్రాంతాల్లో సురక్షిత స్థావరాలు లభిస్తున్నాయనే ఆరోపణలు కూడా ఈ నివేదికతో మరోసారి చర్చకు వచ్చాయి. ఉగ్రవాద సంస్థల కదలికలను నిశితంగా పర్యవేక్షించాల్సిన అవసరాన్ని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఢిల్లీ పేలుళ్ల కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే కొద్దీ ఈ అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్‌పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# లష్కరే చీఫ్ హఫీజ్ సయీద్‌కు పాక్ అండ

**పాక్‌వైపు కన్నెత్తితో భారత్ సర్వనాశనం తప్పదు**
**అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్ ప్రేలాపన**

**న్యూఢిల్లీ,ఆగస్టు 13, ( రిపబ్లిక్ న్యూస్):-**



పంద్రాగస్టు వేడుకలను రెండు రోజుల్లో భారత్ జరుపుకోనుంది. అలాంటి వేళ.. నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కర్ ఎ తైబా చీఫ్‌పై పాకిస్థాన్ మాజీ మంత్రి, అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్ ప్రశంసల వర్షం కురిపించారు. అలాగే భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. లష్కర్ ఎ తైబా చీఫ్ హఫీజ్ సయీద్‌కు తాను సేవకుడిని ఆయన ప్రకటించారు. హఫీజ్ సయీద్ వెంట పాకిస్థాన్‌తోపాటు తాము ఉన్నామని ఈ సందర్భంగా ప్రకటించారు. పాకిస్థాన్ వైపు కనీసం కన్నెత్తి చూస్తే భారత్‌ను అల్లా నాశనం చేస్తారని హెచ్చరించారు. ఆ దేశంలో పక్షుల కిలకిలారావాలు వినపడవని అన్నారు. దేవాలయాల్లో గుడి గంటలు కూడా మోగవని తీవ్ర స్వరంతో పాక్ మాజీ మంత్రి పేర్కొన్నారు. భారత్‌లో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఏం జరగదని ఆయన అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు తన ఫోన్‌లో హఫీజ్ సయీద్ ఫోన్ నెంబర్‌ను అధికారులు గుర్తించారని చెప్పారు. దీంతో ఆ దేశం నుంచి తనను బహిష్కరించారని ఈ సందర్భంగా పాక్ మాజీ మంత్రి షేక్ రషీద్ అహ్మద్ గుర్తు చేసుకున్నారు. బహిరంగ సభలో షేక్ రషీద్ చేసిన ఈ వ్యాఖ్యల వీడియో వైరల్ అవుతోంది. లష్కర్ ఎ తైబా సీనియర్ కమాండర్, పాకిస్థాన్ మార్కజీ ముస్లిం లీగ్ అధ్యక్షుడు ఖాలీద్ మసూద్ సంధుతోపాటు ఆ సంస్థ కేంద్ర సలహా కమిటీ సభ్యుడు ఖారీ మొహమ్మద్ యాకూబ్ షేక్ సమక్షంలో పాక్ మాజీ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు షేక్ రషీద్ అహ్మద్ ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. 2020 నుంచి 2022 వరకు ఇమ్రాన్ క్యాబినెట్‌లో దేశ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రిగా పని చేశారు. అవామీ ముస్లిం లీగ్‌ను షేక్ రషీద్ స్థాపించారు.

# ఆదర్శంగా నిలిచిన రాజ్యసభ ఎంపి విజయ్

**తొలి వేతనాన్ని ఆర్మీ జవాన్ల సంక్షేమానికి అందచేత**

**న్యూఢిల్లీ,ఆగస్టు 13, ( రిపబ్లిక్ న్యూస్):-**




రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ గొప్ప మనసును చాటుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారు. అమరులైన ఆర్మీ జవాన్ల కుటుంబాలకు ఎంపీ అండగా నిలిచారు. ఎంపీగా తనకొచ్చిన మొదటి నెల జీతం మూడు లక్షల రూపాయలను దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులైన ఆర్మీ జవాన్ల కుటుంబాల సంక్షేమం కోసం విరాళంగా అందించారు. ఈ విరాళం చెక్కును భారత కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు విజయ్ స్వయంగా అందజేశారు. దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తూ, ప్రాణత్యాగాలు చేసిన సైనికుల కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. అందులో భాగంగానే ఈ చిరు సాయం చేసినట్లు విజయ్ స్పష్టం చేశారు. పదవి చేపట్టిన వెంటనే తొలి వేతనాన్ని సైనికుల కుటుంబాల కోసం వెచ్చించడం పట్ల విజయ్‌ను పలువురు ప్రశంసిస్తున్నారు.
--------------

# పైలట్ కావాలనుకునే వారికి శుభవార్త.. ఇక ఏపీలోనే శిక్షణ!

**అమరావతి,ఆగస్టు 13, ( రిపబ్లిక్ న్యూస్):-**



ఏపీ ఏవియేషన్ రంగంలో ఒక కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో పైలట్ శిక్షణ కోసం ఎదురుచూస్తున్న యువతకు శుభవార్త అందిస్తూ, ప్రభుత్వం కొత్తగా ఆరు ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ల (ఎఫ్‌టీవో) ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. ఇప్పటివరకు రాష్ట్రంలో అందుబాటులో లేని ఈ సౌకర్యం కర్నూలు, కడప, రాజమహేంద్రవరం విమానాశ్రయాల వేదికగా ప్రారంభం కానుంది. ఈ కేంద్రాల రాకతో ఏపీ ఏవియేషన్ శిక్షణలో ఒక ముఖ్య కేంద్రంగా మారే అవకాశం ఉంది. మొత్తం మూడు విమానాశ్రయాల్లో ఆరు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఏపీఏడీసీఎల్ (ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ) నిర్వహణలో ఉన్న కర్నూలు విమానాశ్రయంలో రెండు ఎఫ్‌టీవోలు రానున్నాయి. వీటిలో మొదటి కేంద్రాన్ని ఈ నెల 22న ప్రారంభించనుండగా, మరొకటి డిసెంబర్ నాటికి అందుబాటులోకి వస్తుంది.
ఇక, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) పరిధిలోని రాజమహేంద్రవరం, కడప విమానాశ్రయాల్లో రెండేసి చొప్పున కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. రాజమహేంద్రవరంలో టెండర్ల ప్రక్రియ పూర్తికాగా, ఆరు నెలల్లో కార్యకలాపాలు ప్రారంభమవుతాయని అధికారులు చెబుతున్నారు. కడపలో ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ మొదలైంది. తిరుపతి విమానాశ్రయంలో కూడా ఎఫ్‌టీవోల ఏర్పాటు ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

# రాయికల్ పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 57 మందికి 18,60,000 సీఎంఆర్ చెక్కులు పంపిణి

## -అల్లిపూర్ లో 22, 50లక్షల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**రాయికల్ మండలం ఆగస్టు,13( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 57 మంది లబ్ధిదారులకు 18 లక్షల అరవై వేల రూపాయలు చెక్కుల రూపంలో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు రాయికల్ మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు సింగిల్ విండో అధ్యక్షుడు ఏన్గు మల్లారెడ్డి , సురకంటి రాజ రెడ్డి, కమ్మరి శ్రీహరి మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ మండల రెవెన్యూ మండల ప్రజా పరిషత్ అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు అలాగే రాయికల్ మండల అల్లిపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 3.50 లక్షలతో ప్రహరీ గోడ,5లక్షలతో కిచెన్ షెడ్ నిర్మాణం ,4 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం పనులకు,గ్రామంలో 6లక్షలతో సీసీ రోడ్డు,4 లక్షలతో అంగన్వాడి భవన మరమ్మత్తు పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .అల్లిపూర్ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగాసన,అథ్లెటిక్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచగా వారిని అభినందించారు.

జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ చేతుల మీదుగా కిష్టం పేట మాజీ సర్పంచ్ తంగేళ్ళ రమేష్ గ తండ్రి



స్మారకార్థం రాయికల్ లయన్స్ క్లబ్ కి ఫ్రీజర్ ను అందజేశారు.

అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెళ్ళి గంగారెడ్డి,సర్పంచ్ గౌతమి వెంకటేష్, పాక్స్ చైర్మన్ రాజలింగం,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యం ఏ ముఖీద్,జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేందర్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ సాగర్ రావు,గ్రామ మండల నాయకులు,సర్పంచులు,అధికారులు ,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# అల్మాయిపేట్ గ్రామ బి ఆర్ఎస్ నాయకులు బుడ్డోల్ల రవిశంకర్ కూతురు జన్మదిన వేడుకలు





**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 13**

అందోల్ మండలం అల్మాయిపేట్ గ్రామంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బుడ్డోల్ల రవి శంకర్ కూతురు దీవెన జన్మదిన సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న బి ఆర్ఎస్ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బర్త్డే కార్యక్రమం విజయవంతం చేశారు

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 13**

చౌటకుర్ మండలం లోని బద్రిగూడెం లో నిండు గర్భిణీ అనిత మరణ వార్త విని వెంటనే బాధిత కుటుంబనికి కలసి ఆర్థిక సహాయం చేసి మనోధైర్యాన్ని నింపి ఉప్పరి గూడెం మాజీ సర్పంచ్ తండ్రి మరణశీ ఇంకో రెండు కుటుంబాల పెద్దలు మరణించిన విషయం తెలుసుకొని వాళ్ల కుటుంబాలను కలసిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ గారు అందోల్ BRS సీనియర్ నాయకులు పెట్లోళ్ల జైపాల్ రెడ్డి గారు మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్ గారు ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య దీ=ూ సీనియర్ నాయకులు దర్శన్ రెడ్డి గారు దేవయ్య గారు గ్రామ సర్పంచ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



# అత్యంత నిరుపేద కుటుంబా సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి. జీవన్ రెడ్డి

**రాయికల్ మండలం ఆగస్టు13( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిధిలోని మహితాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దుమాల రవి (35)నిరుపేద యువకుడు అనారోగ్యానికి గురై జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతూ న్నారు. కాగా బుధవారం ఉదయం రవి ఆరోగ్యం క్షీణించి మృతి చెందాడు. కాగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి భారత రాష్ట్ర సమితి పార్టీ జనరల్ సెక్రటరీ తాటిపర్తి జీవన్ రెడ్డి గారు గురువారం రోజున ఉదయం మండల మరియు గ్రామ నాయకుల తో కలిసి పరామర్శించారు. కాగా మృతి ని కుటుంబానికి గ్రామంలో ఆయన కుటుంబం నివాసం నివాసించేందుకు కూడ ఇల్లు లేకపోవడంతో వారు ఈ రోజు గ్రామంలో ఉన్న శ్మశాన వాటిక లోనే కర్మకఖండ లు జరిపించ డం వల్ల అక్కడకు చేరుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి వారిని చూసి చలించి పోయారు. వెంటనే వారికి ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మృతి చెందిన కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని



ఆయన హామీ ఇచ్చారు ప్రస్తుతం చేయూత పథకం కింద పెన్షన్ మంజూరు చేస్తున్నశీదున్న మరణించిన రవి మరణించిన సర్టిఫికెట్ తీసుకుని వెంటనే చేయూత పథకం కింద వితంతు పింఛను మంజూరు చేయించాలని గ్రామ నాయకులను ఆదేశించారు. ఆయన వెంట రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్. మాజీ జడ్పిటిసి సభ్యులు గోపి మాధవి రాజారెడ్డి రాయికల్ మండల బి అర్ ఎస్. పార్టీ అధ్యక్షుడు బర్కం మల్లేశం జగిత్యాల మండలరూరల్ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ మహితాపూర్ మాజీ యంపిటిసి గోపి రాజారెడ్డి మహితాపూర్. రామోజీ పేట గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ లు దొంగ ప్రణయ్ రెడ్డి ఇద్దశీ సుధీర్ రెడ్డి



గ్రామ వార్డు సభ్యులు బుస గంగా మల్లయ్య అనుమల్ల రమ సత్యనారాయణ నెమిళ్ల లత స్వామి రెడ్డి మండల గ్రామ నాయకులు కొయ్యడి మహిపాల్. మంద రమేష్ జకిలేటి హరీష్ రావు. కడుతల లక్ష్మినారాయణ ఎనగంటి రవి. కొల్ల బుచ్చి రెడ్డి వేణు గోపాల్ లంక దాసరి తిరుపతి. గంగుల శ్రీనివాస్ అనుమల్ల సత్యనారాయణ. శ్రీనివాస్ సంబ గంగాధర్. మిట్టపల్లి రామన్న తురగ నారాయణ రెడ్డి మ్యాకల రాజేషం లింగారెడ్డి. నందన. బొమ్మన సూరత్ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి,, షాదీ ముబారక్, బి ఆర్ ఎస్ హయాంలో సాఫీగా జరిగింది., ఇప్పుడు స్టే దేనికి.,

## బి ఆర్ ఎస్ రాష్ట్ర మైనారిటీ నేత మహ్మద్ సాధిఖ్.,

**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 13**



బి ఆర్ ఎస్, ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాలు లో భాగంగా ప్రవేశ పెట్టిన షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, సాఫీగా సాగిన, అధికార కాంగ్రెస్ పార్టీ హయాంలో అమలు కాకుండా కోర్టు స్టే విధించడం చూస్తుంటే, ప్రభుత్వం దీనిపై సరిగ్గా కోర్టు లో సరిగ్గా కౌంటర్ సమర్పించడం లో చేసిన జాప్యం వల్ల లభిదారులకు తీవ్ర నష్టం జరుగుతుంది అని బి ఆర్ ఎస్ రాష్ట్ర మైనారిటీ నేత మహ్మద్ సాధిఖ్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పథకాల అమలుకు సంభందించి 8 ప్రభుత్వ ఉత్తర్వులపై హై కోర్టు స్టే విధించింది, తదుపరి విచారణ వరకు ఈ జీవో ల ఆధారంగా లబ్దిదారులకు ఏలాంటి నగదు చెల్లించవద్దని ఆదేశించింది. పిటిషనర్ లేవనేత్తిన అంశాల్లో లోని తీవ్రత, ప్రభుత్వం ఇంకా కౌంటర్ దాఖలు చేయకపోవడం పై స్పందించిన న్యాయస్థానం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిందని సాధిఖ్ అన్నారు. ఈ ఆదేశాలు తదుపరి విచారణ వరకు అమల్లో ఉంటాయని చెబుతూ, విచారణ సెప్టెంబర్ 9 కి వాయిదా వేసింది. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, పథకాలను 2014 లో వివిధ జివో ల ద్వారా అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రారంభించింది.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పథకాల అమలుకు చట్టపరమైన, శాసన పర మైన ఆధారం లేదంటూ, ప్రభుత్వం జారీ చేసిన 8 జి వో లను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ హైకోర్టు లో పిటిషన్ దాఖాలు చేశారు. ఈ పిటిషన్ పై జస్టిస్ ఎన్ వి శ్రావణ్ కుమార్ ధర్మసనం బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. దీనిలో ప్రభుత్వం నిర్లక్ష్యం కా నవస్తుంది అని సాధిఖ్ అన్నారు.

# కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను తిప్పికొట్టిన బీఆర్ఎస్ నేతలు

**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 13**

కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డారు.ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంగారెడ్డి అభివృద్ధికి కృషి చేయాల్సిన కాంగ్రెస్ నేతలు సత్యదూరమైన ఆరోపణలు, విమర్శలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. విమర్శలు చేయడం మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని, కాంగ్రెస్ నేతలు తమ భాషను మార్చుకోవాలని హెచ్చరించారు. రాజకీయాల్లో సంస్కారంతో మాట్లాడాలని, వ్యక్తిగత విమర్శలకు దిగితే



బీఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని స్పష్టం చేశారు. ఎవరో చెప్పిన మాటలను పట్టుకుని మాట్లాడకుండా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. విక్రాంత్ ఒ.!వార్డులో డిపాజిట్ కూడా సాధించలేని వారు పెద్ద పెద్ద మాటలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. ముందుగా ప్రజల మద్దతు ఏంటో నిరూపించుకుని ఆ తర్వాత మాట్లాడాలని సవాల్ విసిరారు. ఎవరి స్థాయి, ఎవరి రాజకీయ బలం ఏంటో ప్రజలకు తెలుసని అన్నారు.సంగారెడ్డి అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ చేసిన పనులను ప్రజలు మరిచిపోలేదని, ఆరోపణలు, విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు ఇకనైనా వ్యక్తిగత విమర్శలు పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు.ఈ సందర్భంగా “సత్యదూరపు మాటలు మానుకుని ప్రజల కోసం పనిచేయండి.. వ్యక్తిగత విమర్శలు చేస్తే మాత్రం తగిన రీతిలో సమాధానం ఇస్తాం” అని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.మీడియా సమావేశంలో లక్ష్మి, గౌతమ్, చందు, అజీమ్, చింటూ ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పరిసర ప్రాంతంలో ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహిస్తాం

## ఇంద్ర పార్క్ ధర్నాలో ఆటో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే దస్తగిరి (చోటు)





**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 13** (కవితక్క ఆటో యూనియన్) సలీం ఆటో యూనియన్ అధ్యక్షుల గారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రూప్ సింగ్ గారు ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఎస్ కే దస్తగిరి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన ఆటో సంక్షేమ,బోర్డు 12 వేల రూ.లు అంశాలను మర్చిపోయి ఇంకా ఆటో డ్రైవర్లను మోసం చేయాలని చూస్తుందని వాటిని తక్షణమే ఉపసంహరించుకొని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలని, అందుకోసమే నిరసనగా ఈ నెల 24న రాష్ట్ర వ్యాప్త ఆటో బంధు నిర్వహిస్తున్నామని, దానికంటే ముందుగానే ఆటో యూనియన్లతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేయాలని మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో దత్తూరాం, బిక్షపతి, హాజీ భాయ్, రాజు నాయక్, జార్జ్, ఖాదర్,రఫీ, అఫ్సర్, ఇర్ఫాన్, సంతోష్, మోయిన్, లక్ష్మణ్, ఇస్మాయిల్, నయీమ్, రామస్వామి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# తమిళనాడు సీఎంవిజయ్ ను కలవడం కోసం వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టిన యాదవ్

**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 13**

మహారాష్ట్రకు చెందిన నార్సిహ గ్రామం మండలం దేగులూర్ చెందిన లారీ డ్రైవర్ తమిళనాడు సీఎంగా విజయ్ గెలిస్తే 1000 కిలోమీటర్లు రు పాదయాత్రగా నడుచుకుంటూ డెగ్లూర్ నుంచి తమిళనాడు సీఎం విజయను కలవడం కోసం తాను ఎన్నికల సమయంలో విజయ్ దళపతి సీఎం అయితే నేను నా స్వతగా వేయి కిలోమీటర్లు పాదయాత్ర చేసి సీఎం విజయ దళపతిని కలిసి శుభాకాంక్షలు తెలిపి ప్రజాస్వామ్యంలో మరింత గొప్పగా అనేక బాధ్యత నిర్వహించే విధంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ముందుకు సాగాలని ఒక ఆకాంక్షతో ఈ యొక్క కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది . దీనికోసం ఎన్ని ఇబ్బందులు అయినా ఎన్ని తిప్పలైన విజయ్ దళపతిని కలిసి తమిళనాడు రాష్ట్రం లోనే కాదు భారతదేశంలో మీరు రాష్ట్రంలో తీసుకున్నటువంటి కార్యక్రమాలను అంది ప్రాంతాల్లో నిర్వహించే విధంగా మీ కార్యచరణ ఉండాలని నేను కోరుకోవడమే కాదు అందరూ కోరుకుంటున్నారు దానిలో భాగంగానే మీ ఎన్నికల సమయంలో మా గ్రామంలో ఉన్నటువంటి దేవస్థానంలో మీరు గెలిస్తే నేను మీ దగ్గరకు వస్తానని మా గ్రామంలో ఉన్న దేవునిపై ప్రమాణం చేసి మీ దగ్గరకు నేను పాదయాత్రగా ప్రయాణం చేస్తున్నాను నేను చేస్తున్న పాదయాత్రకు ప్రజలు పార్టీలకు అతీతంగా అందరూ నాకు స్వాగతం పలుకుతూ వారికి తో వచ్చిన సహా శేఖర్






అందిస్తూ నన్ను ముందుకు సాగడం కోసం వాళ్ళ ప్రోత్సాహం చాలా గొప్పగా నేను భావిస్తూ విజయ్ దళపతిని కలిసి ప్రపంచంలో జరుగుతున్న విషయాలపై చర్చించి ఒక రాష్ట్రంలో తీసుకున్న నిర్ణయాలను ప్రపంచవ్యాప్తంగా అమలు చేసే విధంగా ఒక హామీని ఆయన ముందు ఉంచుతూ తదుపరి కార్యక్రమాన్ని ముందుకు కొనసాగిస్తానని కొనియాడారు

# మాతమ్మ విగ్రహ ప్రతిష్టకు ఘనంగా పూజలు నిర్వహించిన, ముక్కా వరలక్ష్మి.

**రైల్వే కోడూరు ఆగస్టు 13 రిపబ్లిక్ న్యూస్.**

ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు అరుంధతి వాడలో నిర్వహిస్తున్న మాతమ్మ విగ్రహ ప్రతిష్టకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు గురువారం కూడా చైర్మన్. టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకురాలుముక్కా వరలక్ష్మి హాజరై అమ్మవారికి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు ఘనంగాచేశారు,అంతేకాకుండా గ్రామస్తులు అండగా ఉంటా అధైర్పడవద్దంటూ భరోసా ఇచ్చారు ఈ సహాయం కావాలన్నా కూడా గ్రామానికి అన్ని విధాల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు మాతమ్మ దేవాలయం అత్యంత వైభవంగా నిర్మించే ందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు గజేంద్ర నాయుడు. కోటి నాయుడు సుబ్బరాయుడు నాయుడు మహేష్ మరి కొంతమంది కార్యకర్తలు పాల్గొన్నారు.





# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం

**- లయన్స్ క్లబ్ పురస్కారాలు అందుకున్న షణ్ముఖ శ్రీనివాస్, రిత్విక్, పోలూరు జనార్ధన్**

**సమాజాభివృద్ధిలో యువత పాత్ర కీలకం: లయన్స్ క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ.**




**నంద్యాల ఆగస్టు 13( రిపబ్లిక్ న్యూస్) :** అంతర్జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని ఆగస్టు 12వ తేదీ న ప్రకటించిన లయన్స్ క్లబ్ యువజన పురస్కారాలను గురువారం సాయంత్రం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో అందజేసి సత్కరించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 316 జె వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమన్నారు. యువత సృజనాత్మక ఆలోచనలతో సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నేషనల్ కంప్యూటర్స్ ద్వారా వందలాదిమందికి కంప్యూటర్ శిక్షణ ఇస్తూ, ఉద్యోగ అవకాశాలు కల్పించిన షణ్ముఖ శ్రీనివాస్, ఇంటీరియర్ డిజైనర్ గా విశేష ప్రతిభ చూపిస్తున్న రిత్విక్, సన్ షైన్ సొసైటీ ద్వారా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన పోలూరు జనార్ధన్ లకు లయన్స్ క్లబ్ అంతర్జాతీయ యువజన దినోత్సవ పురస్కారాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్, కార్యదర్శి మేడా చంద్రశేఖర్ కోశాధికారి సురేష్, జోన్ చైర్మన్ సోమేశుల నాగరాజు, ఉపాధ్యక్షులు పోసిన సుబ్బారావు, సీనియర్ సభ్యులు ఎంపీవి రమణయ్య, చంద్రమోహన్, లాలి స్వామి, మామిళ్ల నాగరాజు,తోట శ్రీనివాస్, రామయ్య తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన అంగన్వాడీల జ్ఞాన జ్యోతి శిక్షణ



**బండి ఆత్మకూరు, ఆగస్టు 13, ( రిపబ్లిక్ న్యూస్):-** అంగన్వాడి కార్యకర్తలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జ్ఞాన జ్యోతి మూడు రోజుల శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. చివరి రోజు ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, శ్రీనివాసులు, గజేంద్రలు అంగన్వాడి కార్యకర్తలకు అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. చిన్నారుల్లో పాఠశాలలపై భయం వీడేలా కేంద్రంలోని ఆట వస్తువులతో పిల్లలను ఆటలాడించి ఆహ్లాదకర వాతావరణంలో ఫ్రీ స్కూల్ విద్యను అందించాలని వారు వివరించారు. అలాగే పిల్లలకు పౌష్టికాహారం అందించి కేంద్రంలో నిర్వహించాల్సిన అన్ని కార్యకలాపాలను పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూపర్వైజర్ తెలిపారు. శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు సూపర్వైజర్ తో పాటు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులతో కలిసి గ్రూపు ఫోటో తీసుకున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం నరేంద్ర మోడీ ఆదేశాల తో ప్రతి ఇంటిపై జాతీయ జెండా.

**ఎం వి ఎన్ రాజేంద్ర.**



**రైల్వే కోడూరు ఆగస్టు 13 రిపబ్లిక్ న్యూస్.** భారత దేశ 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఓబులవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రజా సంఘాలు మండల రెవెన్యూ మరియు అభివృద్ధి కార్యాలయాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారునిర్వహించిన ఇంటింటికి జెండా కార్యక్రమంలో భాగంగా జరిగిన భారీ ర్యాలీలో ముఖ్య అతిథులుగా మండల తాసిల్దార్ ఆకుల సిద్దేశ్వర రావు సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ పాల్గొన్నారు,. సందర్భంగా సిద్దేశ్వర రావు, ఎంపీడీవో రాజేంద్ర మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు, వీరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 'ఇంటింటికి జెండా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల తాసిల్దారు, మండల అభివృద్ధి కార్యాలయం నుండి ర్యాలీగా విద్యార్థులు ప్రజాసంఘాలు అధికారులు మండల కేంద్రం ఓబులవారిపల్లి పురవీధులలో స్వాతంత్ర నినాదాలు చేస్తూ స్టేట్ బ్యాంకు ఎదురుగా మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు,ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా గా భారతదేశంలో జీవిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి భరతమాతకు గౌరవం చాటాలని ఎపిలుపునిచ్చారు.. చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.. విద్యార్థుల దేశభక్తి ప్రదర్శనను నాయకులు, ప్రజలు అభినందించారు. ఎస్సై సుజన్ కుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు మాదక దవ్యాలు గంజాయి వంటి ప్రమాదకర మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని దేశం పట్ల భారత జాతి పట్ల ప్రేమ అభిమానాలతో ఉండాలని అన్నారు గంజాయి అమ్మిన సరఫరా చేసిన నేరమని ఎవరు సేవిస్తున్న అమ్ముతున్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లు గోపిగా ఉంచడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఓ రామ్మోహన్ రెడ్డి, మండల రెవెన్యూ అధికారి మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు పాలెం రెడ్డి మల్లికార్జున,మండల సచివాలయ కార్యదర్శుల అధికారి కృష్ణ, ఏపీవో మల్లికార్జున మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ఏవో ప్రకాష్ , వెలుగు కార్యాలయ సిసి దాము, కార్యదర్శులు బాల సుబ్రహ్మణ్యం, శివప్రసాద్,చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు రైల్వేకోడూరు, పుల్లంపేట పెనగలూరు మండలాల్లో అధికారులు హర్గర్ తరంగా కార్యక్రమాన్ని అధికారులు సిబ్బంది విద్యార్థులు ఘనంగా నిర్వహించడం జరిగినది.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ అవయవ దాన దినోత్సవం

**. అవయవ దానం పై ప్రజల్లో అవగాహన పెంచాలి: లయన్స్ క్లబ్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి**

**. గురు రాజా స్కూల్ లో విద్యార్థులకు నిర్వహించిన అవయవ దాన దినోత్సవ వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతి ప్రదానం**



**నంద్యాల ఆగస్టు 13( రిపబ్లిక్ న్యూస్) :**
ఆగస్టు 13 ప్రపంచ అవయవ దాన దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్జీవో కాలనీలో ఉన్న శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 316 జై గవర్నర్ విరూపాక్ష రెడ్డి, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ,శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి పాల్గొని విద్యార్థులకు అవయవ దాన ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అవయవ దానం పై ప్రజా అవగాహన కరపత్రాన్ని విడుదల చేశారు.విరూపాక్ష రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా దేశంలో అవయవ దానం లభించక ఐదు లక్షల మంది మరణిస్తున్నారని,లక్షన్నర మంది మూత్రపిండ అవయవం అవసరం ఉన్నవారు, ప్రతి ఏటా పది లక్షల మంది నేత్రాలలో కార్నియా మార్పు ద్వారా కంటి చూపు కోసం ఎదురు చూస్తున్న వారు ఉన్నారని తెలిపారు. బ్రెయిన్ డెత్ అయిన వారి బంధువులకు అవయవదానంపై అవగాహన కలిగితే వీరందరికీ పునర్జన్మను అందించే అవకాశం దొరుకుతుందని, అవయవదానంపై ప్రజలలో అవగాహన పెంచడం కోసం మేధావులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.డాక్టర్ రవి కృష్ణ ప్రసంగిస్తూ మనిషి సాధారణంగా మరణించిన ఆరు గంటల లోపు రెండు నేత్రాలను దానం చేయవచ్చని, బ్రతికి ఉన్న సమయంలో తమకున్న రెండు మూత్రపిండాలలో ఒక దానిని, అదేవిధంగా కొంత భాగం కాలేయాన్ని దానం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.వివిధ కారణాల రీత్యా బ్రెయిన్ డెత్ అన్న స్థితికి చేరుకున్న మనుషుల నుండి బంధువుల అనుమతితో గుండె,రెండు మూత్రపిండాలు రెండు ఊపిరితిత్తులు, కాలేయం,రెండు నేత్రాలు అవసరం ఉన్న 8 మందికి అమర్చి వారికి పునర్జన్మను ప్రసాదించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గురు రాజా పాఠశాల హై స్కూల్ విద్యార్థులకు అవయవదాన దినోత్సవం ప్రాధాన్యతపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ సంయుక్త కార్యదర్శి అమిదేల జనార్ధన్ సౌజన్యంతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి తోపాటు లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ సెక్రటరీ మహబూబ్ బాషా,జోనల్ చైర్మన్ సోమేసుల నాగరాజు, కార్యదర్శి మేడా చంద్రశేఖర్,సభ్యులు మామిళ్ళ నాగరాజు, రత్నకుమార్, జగన్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశైలం జలాశయం నీటిని సంరక్షించాలి

## - రాయలసీమ చెరువులను నింపాలి

**తాగునీటి భద్రత, లైఫ్ సేవింగ్ ఇరిగేషన్ తో ఆరుతడి పంటల రక్షణ కల్పించాలి.**

**నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి**



**నంద్యాల ఆగస్టు 13 (రిపబ్లిక్ న్యూస్) :**
శ్రీశైలం జలాశయంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న కృష్ణా జలాలను సమర్థవంతంగా వినియోగించి రాయలసీమ తాగునీటి భద్రత, చెరువుల నింపుదల, ఆరుతడి పంటల రక్షణకు తక్షణ కార్యాచరణ చేపట్టాలని నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు బుధవారం నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఎల్నినో ప్రభావంతో రాయలసీమలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, శ్రీశైలం జలాశయంలోని నీటిని భవిష్యత్ తాగునీటి అవసరాల కోసం సంరక్షించాలని, అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని దిగువకు విడుదల చేసి జలాశయాన్ని ఖాళీ చేయకుండా నీటి విడుదలను క్రమబద్ధీకరించాలని కోరారు.కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని 74 చెరువులకు హంద్రీనీవా ద్వారా నీరు అందించడం, కేసీ కెనాల్ ఆయకట్టు పరిధిలోని చెరువులను నింపడం, కృష్ణగిరి రిజర్వాయర్ నుంచి హంద్రీ నదికి సాధ్యమైన మేరకు నీటిని మళ్లించడం వంటి చర్యలను తక్షణమే చేపట్టాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం సాగులో ఉన్న ఆరుతడి పంటలను కాపాడేందుకు కనీసం ఒకటి, అవసరమైతే రెండు "లైఫ్ సేవింగ్ ఇరిగేషన్" తడులు అందించాలని కోరారు. ఇది అదనపు సాగునీటి డిమాండ్ కాదని, రైతులు ఇప్పటికే పెట్టిన పెట్టుబడిని కాపాడేందుకు అవసరమైన అత్యవసర చర్య అని స్పష్టం చేశారు."శ్రీశైలం జలాశయంలో నీరు ఉన్నప్పుడే రాయలసీమను కాపాడే చర్యలు చేపట్టాలి. జలాశయం ఖాళీ అయిన తర్వాత ఆందోళన చెందడం వల్ల ప్రయోజనం లేదు" అని దశరథరామిరెడ్డి పేర్కొన్నారు.వినతిపత్రంలోని అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు సమితి ప్రతినిధులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గ సభ్యులు ఏరువ రామచంద్రరెడ్డి, పట్నం రాముడు, శివరామిరెడ్డి, రాము, శంకర్‌రెడ్డి, సుధాకర్‌రావు, కృష్ణమోహన్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రసూతి మరణాల నివారణకు పటిష్ట చర్యలు

## గర్భిణీలకు ఆశా, ఏఎన్ఎంలు అందుబాటులో ఉండాలి: కలెక్టర్ డా. ఏ. సిరి







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 13)**
జిల్లాలో ప్రసూతి మరణాలు సంభవించకుండా ప్రతి గర్భిణీకి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి వైద్యాధికారులను ఆదేశించారు. గర్భిణీల ఆరోగ్య పరిరక్షణలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు కీలక పాత్ర పోషించాలని సూచించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రసూతి మరణాలపై వైద్యాధికారులు, సిబ్బంది, ఐసీడీఎస్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఏప్రిల్ నుంచి జూన్ 2026 వరకు జిల్లాలో చోటుచేసుకున్న నాలుగు మాతృమరణాలకు సంబంధించిన నివేదికలను పరిశీలించిన కలెక్టర్.. ప్రతి కేసులో జరిగిన పరిణామాలు, మరణానికి దారితీసిన కారణాలను అధికారులను, ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు.గర్భిణీలు రిజిస్టర్ అయినప్పటి నుంచి వారికి అందించిన వైద్య సేవలు, బీపీ, హీమోగ్లోబిన్, బరువు తదితర ఆరోగ్య వివరాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్యాధికారులు అందించిన సేవలపై కూడా సమీక్షించారు.గర్భిణీలు తమ ఆరోగ్య సమస్యలను ఎప్పుడైనా, ఏ సమయంలోనైనా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు తెలియజేసేలా స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించాలని కలెక్టర్ సూచించారు. హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి వారికి సకాలంలో వైద్య సేవలు అందేలా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు.

**బాల్యవివాహాలపై కఠిన చర్యలు**

బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో బాల్యవివాహాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఐసీడీఎస్ పీడీని ఆదేశించారు. బాల్యవివాహాలకు పాల్పడే వారిపై పోలీసు కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**ఆసుపత్రుల్లో గర్భిణీలపై నిరంతర పర్యవేక్షణ**

ఇప్పటివరకు జరిగిన ప్రతి మాతృమరణ కేసును సమగ్రంగా అధ్యయనం చేసి, ఏమి జరిగింది, ఎలాంటి చర్యలు తీసుకున్నారు, ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోవాల్సి ఉందనే అంశాలను విశ్లేషించాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రుల్లో చేరిన గర్భిణీ పేషెంట్లను నిరంతరం పర్యవేక్షించడం వైద్య సిబ్బంది బాధ్యత అని స్పష్టం చేశారు. పేషెంట్ల కదలికలు, ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం నిఘా ఉండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం లేదా పర్యవేక్షణ లోపాలు గుర్తిస్తే సంబంధిత సిబ్బందికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించి, వారు ఆరోగ్యంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో డీఎంహెచ్‌వో డా. కామేశ్వర ప్రసాద్, డీసీహెచ్ఎస్ డా. జాఫ్రుల్లా, ఐసీడీఎస్ పీడీ విజయ, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com